10-7-1992 శుక్రవారం 12 పేజీలు సంపుటి : 63 సంచిక : విడిప్రతి : రు. 1.50 లు

# జమీన్‌రైతు

స్థాపకుడు : నెల్లూరు వెంకటరామానాయుడు

కలర్ ఆటో జెరాక్స్
శ్రీ రాఘవేంద్ర ఆటో జెరాక్స్
రాధా థియేటర్ ఎదురుగా
నెల్లూరు : ఫోన్: 23469
లామినేషన్ సౌకర్యము కలదు.

# అసమ్మతి సభ తుస్సుమంటుందా?

26తేది విశాఖలో అసమ్మతి శంఖారావం పూరిస్తామని రాజశేఖర రెడ్డి చేస్తున్న ప్రకటనలు రాజకీయ వర్గాలలో ఎటువంటి సంచలనాన్నీ సృష్టించలేక పోతున్నాయి. వాటి పట్ల ప్రతిస్పందనే లేదు. దాదాపు ఆరు నెలల నుంచి రాజశేఖర రెడ్డి ఏదో ఒక రూపంలో అసమ్మతి కుంపటిని రాజేయడానికి ప్రయత్నిస్తూనే వున్నారు. కానీ, ఎంత గాలి ఊదినా ఆ నిప్పు అంటుకోవడం లేదు. ఎప్పటికప్పుడు ఏదో ఒక సంఘటన జరిగి, పొగకూడా లేకుండా చల్లారి పోతూంది. అనుచరులలో ఉత్సాహం నీరు గారిపోతున్నది. వారిని ఉత్సాహ పరచడానికో, లేక జారిపోకుండా రక్షించుకోవడానికో ఈ విశాఖ సింహనాదం నినాదాన్ని నినదింప చేస్తూన్నారు రాజశేఖర రెడ్డి.

ఈ ప్రయత్నంలోనైనా ఆయన విజయుడౌతాడా అన్నది సందేహమే. ఇప్పటివరకు దీనికి అనుకూలంగా ఏ ఒక్క ఎమ్మెల్యే ప్రతి స్పందించినట్లు కన్పడడం లేదు. ఎవ్వరూ ముఖ్యమంత్రిని బహిరంగంగా వ్యతిరేకించి సభలో పాల్గొన బోతున్నట్లు చెప్పలేదు. నల్లేరు మీద బండిలా నడిచిపోతున్న జనార్దన రథాన్ని నిలువరించే వాకచక్యం, శక్తి సామర్థ్యాలు రాజశేఖర రెడ్డిలో వున్నాయన్న నమ్మకం ఎమ్మెల్యేలలో కల్గక పోవడమే దీనికి కారణం. చెన్నారెడ్డి ముఖ్యమంత్రిగా వున్నపుడు అసమ్మతి ఉద్యమానికి పలువురు అగ్రనాయకుల అండవుండింది. వెంగళరావు వంటి వారు బహిరంగంగా మద్దతు పల్కారు. శివశంకర్, విజయభాస్కర్ రెడ్డిలు వెనుక నిల్చారు. పివికూడా అనాడు చెన్నారెడ్డి పట్ల అయిష్టతే. అందువల్ల అప్పుడా ఉద్యమానికంత ఊపు వచ్చింది. దాదాపు 80మంది ఎమ్మెల్యేలు బహిరంగంగా తిరుగుబాటుకు కదలివచ్చారు; చెన్నారెడ్డి పునాదులు కదలించారు.

ఇప్పుడా పరిస్థితి లేదు. జనార్దనరెడ్డి తన పదవికి వేసుకున్న పునాదులు ఎంత గట్టివంటే-వాటిని కూలగొట్టడానికి వాడే గడ్డపారలు వంగి పోవడం తప్ప, ఒక్క రాయిని కదలించడం ఎవరి తరమూ కావడం లేదు. రేపు విశాఖ సభకూడా విఫలం కాక తప్పదనే పరిశీలకులు భావిస్తున్నారు. ఈ సభకు కొత్త అసమ్మతి వాదులు వచ్చే సంగతి దేముడెరుగు- ఉన్నవారిలోనే ముసలం పుడుతున్నది. ఈ సభకు నల్లపరెడ్డి శ్రీనివాసుల రెడ్డిని పిల్చి, మైకు చేతికిస్తే తాము గైర్ హాజరౌతామని కొందరు అసమ్మతి ఎమ్మెల్యేలు రాజశేఖర రెడ్డిని హెచ్చరించారట. శ్రీనివాసుల రెడ్డిని దూరంగా పెట్టడానికి ఆయనిప్పుడు ప్రయత్నిస్తున్నారు. ఇది శీనయ్యకు కోపం తెప్పించింది. నా చరిష్మాముందు వెల వెలపోతామనే భయంతోనే నన్ను అసమ్మతి సభకు రానివ్వకుండా చేయజూస్తున్నారు అని శ్రీనివాసుల రెడ్డి పత్రికల వారి దగ్గర నిందించారు.

నిలవమని బ్రతిమాలాడినా, ఎవరూ మొగ్గు చూపలేదు. ఇప్పటికిప్పుడు నాయకత్వం మార్పే అవకాశంలేదు. కాబట్టి, అనవసరంగా తొందరపడి, వున్న పదవులను, జరుగుతున్న పనులను నష్టపరచుకోవడం ఎందుకన్న ధోరణిలో వ్యవహరిస్తున్నారు చెన్నారెడ్డి అనుచరులు.

## పదిమంది ఎమ్మెల్యేలు హాజరయ్యే పరిస్థితి కూడా కన్పించడం లేదు!

ఈ సభకు రాజకీయ బలోన్నతి కల్పించడానికి చెన్నారెడ్డి చేసిన ప్రయత్నమూ విఫలమైంది. అది పనిగా ఆయన రాజస్థాన్ నుంచి వచ్చి, తన అనుచరుడన్న వారినందరినీ పిల్చి, అసమ్మతి ఉద్యమానికి చేదోడుగా

ఎమ్మెల్యేలలో కంటే, మంత్రుల లోనే తిరుగుబాటు తత్వం స్పష్టంగా కన్పిస్తూంది. సంగీతం వెంకట రెడ్డి ఓపన్‌గా ముఖ్యమంత్రిని నిందిస్తున్నారు; శపథాలు చేస్తున్నారు;

కొరవ 7 పేజిలో

# చెన్నారెడ్డి ఎందుకింతదిగజారాడు?

వయస్సు, విజ్ఞానం, వివేకం, అనుభవం వంటివేవీ రాజకీయ పదవీ లాలసత ముందు పనిచేయవని; రాజకీయవాది దురాశా పరుడైతే సభ్యతా, సంస్కారాలకూ విలువ వుండదని

## గవర్నరు పదవి ప్రతిష్టను భ్రష్టుపట్టిస్తున్నాడు

నిరూపించాడు- రాజస్థాన్ గవర్నర్ డాక్టర్ మర్రి చెన్నారెడ్డి. ఆయనిటీవల జరిపిన హైదరాబాదు పర్యటన అత్యంత గౌరవ ప్రదమైన గవర్నర్ పదవినే కాదు – వ్యక్తిగా ఆయన స్వంత ప్రతిష్టనూ అధఃపాతాళానికి దిగజార్చింది.

గవర్నర్ హోదాలో రాజధానికి వచ్చిన ఈ పండుముదుసలి నాయకుడు, రాష్ట్ర ముఖ్యమంత్రిత్వం పై మమకారం చంపుకోలేక, అది తనకు దక్కడం లేదనే దుగ్ధతో, మళ్లీ దక్కుతుందేమో నన్న దురాశతో వ్యవహరించిన తీరు, మాట్లాడిన వైఖరి, ఆయన అనుచరులకు, అభిమానులకు కూడా ఆయన పట్ల జుగుప్స కల్గించే రీతిలో వుండినాయి.

ఈ పర్యటనలో చెన్నారెడ్డి, - తనను రాష్ట్ర రాజకీయాలకు దూరం చేయడం పట్ల ఆక్రోశాన్ని, ముఖ్యమంత్రి జనార్దన రెడ్డి పట్ల అక్కసును బహిరంగంగా, నిస్సిగ్గుగా వెళ్ళగక్కాడు. గవర్నర్ హోదా మరచి, ఆ పదవి గౌరవాన్ని దిగదుడిచి, చవకబారు రాజకీయ వ్యాఖ్యలు చేశాడు. తన

కొరవ 7 పేజిలో

సాయిజీ మార్బుల్స్ ఫోన్ :29355
దర్గామిట్ట పోస్టాఫీను ఎదురుగా నెల్లూరు.

అత్యుత్తమక్వాలిటీ | ఎక్కువ రకాలు | తక్కువ ధరలు

- ★ రకరకాల రాజస్థాన్ మార్బుల్స్-గ్రానైట్లు
- ★ ఎలివేషన్లకు, సిట్‌ఔట్, బాత్‌రూం, కిచెన్, పూజ రూములకు ప్రత్యేక మార్కో టైల్స్-గ్రానైట్ టైల్స్
- ★ సెరామిక్ టైల్స్ ధరంతే మార్బుల్ టైల్స్
- ★ షోరూం, హోటల్, బార్‌లకు కౌంటర్లు, టేబుల్‌టాప్స్ ప్యూర్‌వైట్ మార్బుల్స్ విగ్రహాలు, ఫ్యాన్సీ ఆర్టికల్స్

మా బ్రాంచి 152బాపూజి మార్కెట్ కాంప్లెక్స్, ఒంగోలు.

## జమీన్‌రైతు ప్రకటనల రేటు పెంపు

పెరిగిన న్యూస్ ప్రింట్‌ధర, మోయలేని భారంగా పరిణమిస్తున్న నిర్వహణా వ్యయం, అమిత ప్రియమై పోయిన ప్రింటింగ్ ఖర్చులతో పత్రిక నడపడం దుస్తరంగా వుంది. విధిలేని పరిస్థితులలో పత్రిక ప్రకటనల రేటు కొద్దిగా పెంచవలసి వస్తున్నది. 3వ తేది సంచిక నుంచి ప్రకటన రేట్లు క్రింది విధంగా మార్పుచేశాము.

| | పాత ధర | కొత్తధర |
|---|---|---|
| కాలం సెంటీమీటరు | రూ.10.00లు | రూ.12.00లు |
| ఫుల్‌పేజీ | రూ.1900లు | రూ.2250లు |
| అరపేజీ | రూ.950లు | రూ.1100లు |
| మొదటిపేజీ | 100శాతం అదనం | |
| ఆఖరుపేజీ | 50శాతం అదనం | |

### చందారేటు మార్పు

పత్రిక చందా రేటులోనూ స్వల్పసవరణ చేయక తప్పడం లేదు. ఇక నుంచి పత్రిక చందా

| | |
|---|---|
| సంవత్సరానికి | రూ.100.00లు. |
| అర్ధసంవత్సరం | రూ.50.00లు. |
| విడిప్రతి | రూ.2.00లు. |

పాఠకులు, ప్రకటన కర్తలు సహృదయంతో అర్థం చేసుకొని, పత్రిక నిర్వహణకు యథాప్రకారం సహకరించగలరని విశ్వసిస్తున్నాము.

-మేనేజరు.

# పినాకినీ తీరం

## ఎవరిదీ కుతంత్రం?

శ్రీ వైఎస్. రాజశేఖర రెడ్డి నెల్లూరు కార్యక్రమం అంత రాద్ధాంతం కావడానికి కారణమేమి? కారకులెవరు? అది రాజశేఖర రెడ్డికి తెలియకుండా వేయబడిన పథకమా? కుతంత్రమా? లేక, ఆయనకు తెలిసి జరిగి, పత్రికలలో వూహించని ప్రాధాన్యత సంతరించుకున్న తర్వాత జరిగిన సవరింపా?

నెల్లూరులోని ఒక వారపత్రిక వుత్సవానికి రాజశేఖర రెడ్డి గారొస్తారని కొంత కాలం క్రితమే వినబడింది; ఇప్పుడు కొత్తగా పిలవడం కాదు. రావడం కాదు. ఇప్పుడు వివాద గ్రస్తమైన కొత్త విషయమల్లా ముఖ్యమంత్రి మీద అసమ్మతీయులు ప్రారంభించనున్న వ్యతిరేక ప్రచార సమరానికి ఆ సభ మొదటి వేదిక కాబోతుందనేదే! ఆ వేదిక మీద రాజశేఖర రెడ్డి గారే కాకుండా, నల్లపరెడ్డి శ్రీనివాసుల రెడ్డి జనార్దన రెడ్డి విరోధి వర్గమంతా చేరి యుద్ధభేరి మ్రోగిస్తుందనేది ఆ వార్త సారాంశం. తెరచాటున ఏమి జరిగిందో ఏమో తెలియదు గాని, ఆఖరకు రాజశేఖర రెడ్డి ఒక వివరణాత్మక ప్రకటన చేశారు. "రాష్ట్రంలో కాంగ్రెస్‌ను కాపాడండి" అనే తమ జనార్దన రెడ్డి వ్యతిరేక వుద్యమం 26 తేది విశాఖలో ప్రారంభమవుతుందని, నెల్లూరు నుండి కాదని; 19 తేది తన నెల్లూరు కార్యక్రమం పత్రిక వుత్సవానికే పరిమితమవుతుందని ఆయన స్పష్టం చేశారు.

అంటే నెల్లూరులో ముఖ్యమంత్రి ప్రతికూల ప్రచార కార్యక్రమానికి 19 తేది ప్రారంభోత్సవం జరుగుతుందనే వార్త రాజశేఖర రెడ్డికి తెలియకుండా, శాశ్వత అసంతృప్తి జీవి అయిన మరొక నాయకుడు ఆ వార్తను గాలిలో వదిలి దానిపై ప్రతిస్పందనను పరీక్షించ దలచుకున్నారా? లేక, అందరూ మాట్లాడుకుని వన్నిన పథకం, తంత్రం తిప్పి కొట్టిందా? నాకు మాత్రం మొదటిదే వాస్తవంగా వుంటుందేమోనని పిస్తుంది. కార్యక్రమం నెల్లూరుది కావడం, చేతికి చిక్కి ప్రతిరాయిని జనార్దన రెడ్డికి గురిపెట్టి రువ్వే ఆయన కరుడుకట్టిన ప్రథమ శత్రువు అక్కడుండడం, రాజశేఖర రెడ్డి గారి అసమ్మతి పడపలో ఆయనా వుండడం నా వూహకు కారణం. మరొకటి – పత్రిక వేదిక అసంతృప్తుల వేదిక కాబోదని, దానికి అరోజే నెల్లూరులోనే వేరుగా బహిరంగ సభ జరుగుతుందని మొదటి వార్త తర్వాత ఒక వార్త వచ్చింది. మొదటి ఎత్తుగడ విఫలంకాగా, తన లక్ష్యాన్ని నెరవేర్చుకునేందుకు ఆ వ్యక్తి ఎందుకు ఈ వన్నాగం పన్ని వుండ కూడదు – అనేది కూడా నా సందేహం.

రాజశేఖర రెడ్డి జనార్దనరెడ్డి వ్యతిరేకోద్యమానికి కాంగ్రెస్‌ను కాపాడండి అని నామకరణం చేయడం అసంబద్ధం, అనాలోచితం. 1985 ఎన్నికలో ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడుగా తన వ్యతిరేకుల పట్ల ఈర్ష్యాద్వేషాలతో కాంగ్రెస్‌ను నాశనం చేసిన ఈ పెద్దమనిషి, ఇప్పుడు కాంగ్రెస్‌ను కాపాడండంటూ వేదిక లెక్కడం హాస్యాస్పదంగా వుం డదూ? పార్టీ అంతరంగిక సమావేశాల్లో వ్యక్తులను గూర్చిగాని, సమస్యలను గూర్చిగాని చర్చించ వలసిన, విమర్శించ వలసిన విషయాలను బహిరం గంగా దుయ్యబడుతూ, దూషిస్తున్న వ్యక్తి కాంగ్రెస్ ను కాపాడడానికి వేదిక ఎక్కాడంటే నవ్వరూ? పార్టీ పట్ల శ్రద్ధాసక్తులు గల వ్యక్తులు, పార్టీ శ్రేయస్సును కోరుకునే వ్యక్తులు చేయవలసిన పనికాదిది; ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షతను చేసిన నాయకుడు చేయవలసిన పనికాదిది; పార్లమెంటు మెంబరు గా వున్న బాధ్యతగల వ్యక్తి చేయదగిన పని కానే కాదిది.

రాజశేఖరరెడ్డి తెలుగు దేశం ప్రభుత్వంతో, ఎన్టీరామారావు తో, జంకుగొంకులేకుండా పోరాడినపుడు ఆయన హీరోగా ప్రజాభిమానాన్ని చూరగొన్నారు. ఏడేళ్ల తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే మొదట చెన్నారెడ్డి మీద, తర్వాత జనార్దన రెడ్డి మీద ధ్వజమెత్తడ మొక్కటే తన కార్యక్రమం చేసు కున్నందువల్ల తెలుగుదేశం పోరాటం తో లభించిన ప్రతిష్టను కోల్పోయాడు. రాజశేఖర రెడ్డి ప్రకటనలంటే అప్పట్లో ఆసక్తిగా చదివేవారు; ఈనాడు రోజూ వుండే బూరగే గదా అని వుదాశీనం వహిస్తున్నారు. అంత వున్నతంగా వుండిన ఆయన పేరు ప్రతిష్టలు ఈనాడు లేవు. దానికి కారణం ఆయనే; ఆయన చేపట్టిన సింగిల్ పాయింట్ ప్రోగ్రామే!

సింగిల్ పాయింట్ ప్రోగ్రాంలో శ్రీనివాసులు రెడ్డి పూర్వపు విలువను కోల్పోయాడు, పతనమై పోయాడు, అతనన్నా, అతని ప్రకటనలన్నా చుల్కనైపోయాయి. శ్రీనివాసులు రెడ్డి గారి దయనీయ పరిస్థితి రాజశేఖర రెడ్డికి కలగకూడదని నా కోర్కె.

## ఎందుకీ అనుకరణ?

1978 తర్వాత శాసన సభ్యుల తీరు తెన్నులు, కార్యసరళి, ప్రజాసం బంధాలలో పూర్తి మార్పు వచ్చింది.

కొరవ 10 పేజిలో

ONIDA
CTV - B&W TV - VCR - WASHING MACHINE
అథరైజ్డ్ డీలరు
శ్రీదేవీ ఏజన్సీస్
కార్పొరేషన్ బ్యాంకు ప్రక్కన, ట్రంకురోడ్డు, నెల్లూరు. ఫోన్: 25994
ప్రభుత్వ ఉద్యోగులకు ఋణ సౌకర్యము కలదు.

# త్రాగుడు నిరోధానికి స్త్రీలే వుద్యమించాలి!

**పాతజ్ఞాపకాలు నేటి అనుభవాలు**

తెలంగాణాలో నక్సలైట్లు ప్రారంభించిన సారా అమ్మకాన్ని నిరోధించే వుద్యమం నెల్లూరు జిల్లాకు కూడా ప్రాకింది. అది దౌర్జన్య పూరితమైంది, హింసాయుతమైనది; ఇది శాంతి యుతమైన సత్యాగ్రహం వంటి ప్రతిఘటన. అది పార్టీ పరంగా పురుషుల ప్రాబల్యంతో జరిగేది; అంతరంగికంగా రాజకీయవాదుల ప్రోద్బలము, మద్ధతులు న్నాయో లేవో తెలియదు గాని, ఇది కేవలం స్త్రీలచే నిర్వహింపబడుతున్న వుద్యమం. అది రాజకీయమైంది గాని, రాజకీయ తరమైంది గాని, శాంతి యుతంగా జరిగినంత వరకు, శాంతి భద్రతల సమస్యలకు ఆస్కారం లేనంత వరకు సమర్థనీయమైనదని, అవసర మైనదని నా అభిప్రాయం.

కాని ఈ వుద్యమం ఏ మార్గంలో సాగితే మంచిది అనే మీమాంస కలుగుతున్నది. ప్రభుత్వ వేలంలో పాడి, అంగళ్ళకు సారాయి పొట్లాలు చేరవేసే వాహనాలను అడ్డగించి, పొట్లాలను ధ్వంసం చేసి, కొనుగోలు చేసిన కంట్రాక్టరును నష్టపరచడం వుచితమా? అసలు, ప్రభుత్వ సారాయి అంగళ్ల వద్ద అమ్మకుండా, తాగనివ్వకుండా పికెటింగ్ జరపడం వుత్తమమా? కల్లు, సారాయి అంగళ్ల పికెటింగుకు గాంధీజీ ఒక సత్యాగ్రహమే నడి పారు; అందులో వేలాది మంది జైళ్ల పాలయ్యారు. నా చిన్నతనంలో నేను చూశాను –మా వూళ్ళో కల్లు సత్యాగ్రహంలో అరెస్టయిన ముగ్గురు నలుగురిని పూలమాలాలం కృతులనుజేసి ఒక పెద్ద బండి మీద ఆశీనుల గావించి, వూరేగించడం నాకు ఇప్పుడు చూచినట్లుగా వుంది. ఆ సత్యాగ్రహంలో పాల్గొని జైలుకు పోయిన వారిలో ఎవరైనా బ్రతికి వుండడమంటూ జరిగితే, అటువంటి వారు కూడా ఇప్పుడు తాగుడుకు అలవాటు పడివున్నా ఆశ్చర్యం లేదనుకోండి! ఆ రోజుల్లో ఇల్లు వాకిలి పెళ్ళాం పిల్లలను వదలి గాంధీజీ పిలుపుతో జైలుకుపోయిన మహనీయుల పట్ల అపచారంగా ఈ మాట అనడం కాదు; అంతా తల్లక్రిందుల మార్పు కాబట్టి ఆ విధంగా అనుకోవలసి వస్తున్నది.

ఇప్పుడు ప్రజల్లో ఆనాటి వుత్తేజం, చైతన్యం, త్యాగనిరతి, తెంపు వున్నాయా? శాంతి సహనాలున్నాయా? కేవలం దేశం కోసం, ప్రజల కోసం చిత్తశుద్ధితో హింసా రహితంగా వుద్యమం నిర్వహించే నాయకత్వం అప్పటి వలె ఇప్పు డుందా? ప్రారంభించిన వుద్యమం వెర్రితలలు వేసే ప్రమాదం వుత్పన్నమైన పరిస్థితులలో నిలపమని ఆదేశించి, నుగ్రీవాజ్ఞగా శిరసావహింప చేయగలిగిన నాయకుడు ఆనాటి వలె ఈనాడు ఒక్కరైనా వున్నారా? శాంతి య ుత సత్యాగ్ర హంతో ది గివచె ప్రభుత్వ లాంటిది ఈనాడు వుందా? అసలు ఈనాటి ప్రభుత్వాలకు కళ్ళు, చెవులు, హృదయాల వంటి ప్రజల పరిస్థితులు కనిపించే వినిపించే స్పందించే ప్రధానమైన అవయవాలు న్నాయా? ఇటువంటి సందేహాలు, సంశయాలు సవాలక్ష కలుగుతున్నాయి. అందువల్ల అప్పటి సత్యాగ్రహ సమ రాలకు ఇప్పుడు చెల్లుబడివుందని చెప్పడానికి ఎట్లా సాహసించడం?

ఏమైనా తాగుడు వల్ల నాశనమ వుతున్నది పేదవారు. అందులోనూ సంపాయించింది కల్లుసారాయి అంగళ్లకు తగలేసిత మను వస్త్రుల పాల్జేయడమే కాకుండా, భర్తల చేత నిత్యమూ చితక బాదించుకునే భార్యలు, అనాధులవలె బ్రతికే బిడ్డలు క్రుంగి కృశించి పోతున్నారు. త్రాగుడు వ్యతిరేకోద్యమానికి గాని, సారాయి అంగళ్ల బహిష్కరణకు కాని, పేద మధ్య తరగతి మహిళా వర్గాల నుండి సానుభూతి సహకార సహాయాలు లభించి తీరుతాయి. స్త్రీ జాతి వుద్యమిస్తే సాధ్యం కాని, సాధించలేని కార్యం ఏది

కొరవ 11 పేజిలో

## డామిట్ కథ అడ్డం తిరిగింది!

☆ రసిక్ ☆

గతశతాబ్ది చివరి శకంలో
గురజాడ రచించిన 'కన్యాశుల్కం' నాటకం చివరన
గిరీశం తన మేధస్సు ఖంగుతిన్న వేళ అన్నమాట–
"డామిట్! కథ అడ్డం తిరిగింది!"
గిరీశం లాంటి 'జంటిల్మెన్'ల కాంధ్రదేశమే కాదు
భారతదేశం యావత్తూ పుట్టిల్లేమరి!
ఎటువచ్చీ ఇతర పాత్రల్లోనే కాస్త
అటూ ఇటూగా మార్పు వస్తూంటుంది కథలో–
[illegible] నేడు మన దేశంలో రంగంపైన
తాండ్రాడుతోన్న "హర్షద" విదంగం గమనించండి వాలు–
ఈ కథలో "యంగ్ బ్యూటీ ఫుల్ విడో" బుచ్చెమ్మ
ఏకంగా వేలాదువేల కోట్లపై చిలుకు నగదు బొమ్మ;
పదో పాతికో చేతబెట్టించుకొని
బండిదారి మళ్ళించిన బండివాడు – బ్యాంకరు;
బండెక్కకుండా "ఏనుగెక్కి" నిద్రపోయి
భళ్ళున తెల్లవారితే మేలుకొని
తెల్లబోయి "షేక్స్పియర్ మొహం" పెట్టిన
బడుద్ధాయి వెంకటేశం –కొల్లబోయిన ప్రజ;
కన్నకూతురు కనిపించకుండా పోయిందని
చతికలబడిన వెంకమ్మ దేశమాత;
తిన్నయింటి వాసాలే లెక్కపెట్టి
తిన్నగా తన పరువును వీధి పాల్జేసినందుకు
ఆగ్రహోదగ్రులై మండిపడుతోన్న
అగ్నిహోత్రావధానులు – మన ఆర్థిక రంగం;
ఈ కథానాయకుని ఆట కట్టించేందుకు
ఎంతగానో శ్రమిస్తోన్న మధురవాణి
ఆఖరికి సౌజన్యారావు పంతులు నోట
"ఔరా ఆషాఢభూతి! గెటవుట్" అని పలికించి
గిరీశాన్ని గెంటించి, పంతులుగారి
కరవాలనం పుచ్చుకుంటుందా లేదా అన్నదింకా
తెరమీద తేలవలసిన ప్రశ్న!
అప్పుడు కూడా గిరీశం అనే మాట
"కథ అడ్డం తిరిగింద"నే కాని
కథ ముగిసిందని కాదు;
కారణం, గిరీశం కథ కెన్నడూ
కామాలే తప్ప, ఒక అంతమంటూవుండదు గనుక.
(కన్యాశుల్కం నాటకం గతంలో చదువుకొన్నవారికి, వర్తమాన భారతంలోని 'హర్షదోపాఖ్యానం' చదువుతున్నవారికి మాత్రమే ఈ కవిత పరిమితం)

# జమీన్‌రైతు

## డొనేషన్లుంటే తప్పేమి?

రాష్ట్రంలో డొనేషన్ల ప్రాతిపదికపై మెడికల్, ఇంజనీరింగ్, పాలిటెక్నిక్, కాలేజీల స్థాపనను అనుమతించాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని అనవసరంగా వివాదాస్పదం చేస్తున్నారు;మ

ే సిబూసిమారేదుకాయ చేసి, ప్రజలను తప్పుద్రోవ పట్టించ జూస్తున్నారు. ప్రభుత్వం చేసే ప్రతి పనినీ విమర్శించడమే ప్రతి పక్షం బాధ్యత అనే దురభిప్రాయం ప్రబలిపోవడమే దీనికి కారణమేమో!

డొనేషన్లపై కాలేజీలు నడపడమంటే విద్యను అమ్మడమే. కాని, దేశంలో, 'సరస్వతి' ఏనాడో విక్రయవస్తువైపోయింది. ఎల్ కె జి నుంచే చదువును అమ్మడం, కొనడం సర్వసాధారణమైపోయింది. పైపెచ్చు ఉచితంగా చెప్పే సర్కారు చదువుకు గడ్డిపరకంత విలువకూడా లేదు. స్కూలు స్థాయిదాటిన తర్వాత కోచింగ్ సెంటర్లు, రెసిడెన్షియల్ కాలేజీలు చదువును ఎంతటి లాభసాటి బేరంగా మార్చింది కళ్లముందు కన్పిస్తూనే ఉంది. మూడు వందల ఫీజుతో కాలేజీలు నడిపే ప్రభుత్వ కాలేజీల వైపు తల్లిదండ్రులు ముఖం కూడా చూపడం లేదు;అదే చదువుకు 30వేలు కుప్పబోసి కోచింగ్ సెంటర్ల గుమ్మాల ముందు పడిగాపులు కాస్తున్నారు. ఈ పరిస్థితులలో చదువు అమ్మకం అనే నినాదం కేవలం నినాదానికి మాత్రమే సరిపోతుంది; దానికి విలువ లేదు.

వృత్తి విద్యాకోర్సులలో డొనేషన్లు ప్రవేశ పెడితే, అవి కేవలం ధనవంతులకు మాత్రమే పరిమితమౌతాయనే ప్రచారం అర్థం లేనిది. ఆంధ్రప్రదేశ్‌లో డొనేషన్లు లేకుంటే కర్ణాటక కో, తమిళనాడుకో వెళ్ళి, కట్టి, చదివించుకుంటారు; చదివించుకుంటున్నారు కూడా! మన రాష్ట్రం నుంచి ప్రతి సంవత్సరం ఎన్నివేల మంది విద్యార్థులు, ఎన్నికోట్ల రూపాయలు కర్ణాటకకు తరలించుక పోతున్నారో లెక్కించలేము. అక్కడి కాలేజీలలో కొన్ని కేవలం ఆంధ్ర విద్యార్థులతోనే నడుస్తున్నాయి. ఆ డబ్బు కట్టే అవకాశం లభిస్తే, ఇక్కడే కట్టి,తమ కళ్లముందే తమ పిల్లల్ని చదివించుకునే అవకాశం తల్లిదండ్రులకు లభిస్తుంది.

ప్రభుత్వం కొత్త, పాత కాలేజీలు రెండింటిలోనూ సగం సీట్లు మెరిట్ కల్గిన విద్యార్థులకు కేటాయించడం వల్ల ప్రతిభ కల్గిన విద్యార్థులకు ఏ ఇబ్బందీ ఎదురు కాదు. వారికి సీట్ల సంఖ్య తగ్గి పోతుందనేది సైతం దురభిప్రాయం. పాత కాలేజిలలో తగ్గే మెరిట్ సీట్లు, కొత్తకాలేజిలలో పెరుగుతాయి. ఇదివరకటి కంటే రిట్ విద్యార్థులకు అత్యధిక సీట్లు లభించే అవకాశం వుంటుందే తప్ప, అవకాశాలు క్షీణించవు

ఇవన్నీ ప్రతిపక్షాలకు తెలియని, తెలుసుకోలేని విషయాలు కావు. కాని విమర్శే తమ జీవనాపథంగా భావించే తత్వం వారిని ఆవహించి వుండడంతో, ఈ నిర్ణయాన్నీ వారు ఎకిపారేస్తున్నారు. తమ నెగటివ్ ఆలోచనా ధోరణి వల్ల రాష్ట్రానికి, విద్యార్థిలోకానికి తామెంత అపకారం చేస్తున్నదీ వారు లక్ష్యపెట్టడం లేదు. రాష్ట్రంలో నాలుగైదు మెడికల్ కాలేజీలు, పదిపదిహేను ఇంజనీరింగ్ కాలేజీలు కొత్తగా ఏర్పడితే ఉన్నత విద్యపై మోజు, అభిలాష కల్గిన వేలాది మంది విద్యార్థులకు ఉపయోగం కలుగుతుందే తప్ప, విద్యావాతావరణానికి, విలువలకు, ప్రమాణాలకు జరిగే నష్టం ఏమి వుంటుంది? మెడికల్ కాలేజీలు ఏర్పడితే, వాటికి అనుబంధంగా ఆధునిక ఆస్పత్రులూ నెలకొంటాయి. రాష్ట్రంలో వైద్య సదుపాయాలు విస్తరిస్తాయి. ఆ కాలేజీలు వుండే పరిసరాలలో నగరాలు, పట్టణాలు వృద్ధిచెందుతాయి. విద్యార్థులలో అందరూ ప్రతిభ కల్గిన వారే వుండాలను కోవడం, వుంటారనుకోవడం భ్రమ. సగటు విద్యార్థి ఇంజనీరో, డాక్టరో, కావాలనుకొంటే వీలు కాదని చెప్పడం ధర్మమా? కొనడా! అతడికి ఒక అవకాశం ఇవ్వడం నేరమా? అందరు విద్యార్థులూ డబ్బు కట్టి చదువుకోలేక పోవచ్చు; అంతమాత్రాన కట్టగల్గిన వాడినీ వద్దనడం తప్పు. ప్రభుత్వం, వృత్తివిద్యల పట్లమోజు కల్గిన వారందరికీ విద్యావకాశాలు కల్పించే పరిస్థితులుంటే, ఆ వాదం చేయడం సబబౌతుంది. కాని అన్ని కాలేజీలు స్థాపించి, నిర్వహించే పరిస్థితిలో ప్రభుత్వంలేదు. డొనేషన్‌లు లేకుంటే ప్రైవేటు వ్యక్తులు కోట్ల పెట్టుబడితో కూడిన కాలేజీలు నిర్వహించలేరు. అమ్మపెట్టదు, అడుక్కుతిన్నివ్వదు అనే సామెతలో ప్రభుత్వం వ్యవహరించాలని ప్రతిపక్షాలు వత్తిడిచెయ్యడం, విద్యార్థుల క్షేమం కోరి చేసే పనికాదు.ప్రైవేటు మెడికల్, ఇంజనీరింగు కాలేజిల స్థాపనకు ప్రతిపక్షాలు అభ్యంతర పెట్టడం మానుకోవాలి.

అదే సమయంలో ప్రభుత్వం కూడా ఈ కాలేజీలు స్థాపన విషయంలో నిందలకు, అపోహలకు, అపార్థాలకు, ఆరోపణలకు ఆస్కార మివ్వని రీతిలో వ్యవహరించాలి. కాలేజి స్థాపనకు అవసరమైన వసతులు, సౌకర్యాలు కల్పించగల్గిన వారికి, సమర్థవంతంగా నిర్వహించగలరనే నమ్మకం కల్గినవారికే ఆ బాధ్యత అప్పచెప్పాలి! రాష్ట్రంలో వెనుక బడిన, విద్యాసౌకర్యాలు లోపించిన ప్రాంతాలకు ప్రాధాన్యత నివ్వాలి. డొనేషన్ల రూపంలో వచ్చే ధనాన్ని తమ స్వంత లాభంగా భావించుకోకుండా, అధిక భాగం ఆయా కాలేజీల అభివృద్ధికే వెచ్చించేట్లు, ఆస్పత్రుల వంటి అనుబంధ సంస్థల విస్తృతికి ఉపయోగ పెట్టేటట్లు నిర్బంధాలు విధించాలి; నియంత్రించాలి. అప్పుడే ఈ విధానం వల్ల ప్రజలకు శ్రేయస్సు.

# జమీన్‌రైతు

8పేజీలు అణా

10-7-42.

చైనాలో జపానువారి నష్టాలు గత 5సంవత్సరాల యుద్ధంలో జపాను నష్టాలు జాబితా చదువుకోండి-

జపాను సైనికులు చచ్చింది 10లక్షలు; దెబ్బలు తిన్నది 15లక్షలు ఖయిదీలుగా పట్టుబడ్డది 29,925 మంది. 5సం.లలో చేసిన పెద్దయుద్ధాలు 14; గొరిల్లా యుద్ధాలు10,375 జపానుని కదలకుండా జేసిన వివరం. కాల్పులదివిజన్లు30; అశ్వికదళ సైన్యం రెజిమెంట్లు15;విమానములు 1000

### నెల్లూరు టౌన్

### ఆయుర్వేద సభ

ప్రభుత్వంవారు ఆయుర్వేద వైద్యులను రిజిస్టర్డు ప్రాక్టీషనరు అనే పట్టీనుండి తొలగించిన ప్రకటనను గూర్చి అసమ్మతి తెలుపుటకు శ్రీ బెజవాడ రామ చంద్రారెడ్డి గారి అధ్యక్షత క్రింద 12తేది ఉ.9గంటలకు పురమందిరాన సభ జరుగును. వైద్యులు, అభిమానులు దయచేయవలెనని శ్రీమాన్ ఏటూరు శ్రీనివాసాచార్యుల వారు పిలుస్తున్నారు.

* * *

సాధంటమూర్తి కంపెనీ వారి లైటు ...లోకి ...కాశాన్ని కక్కిందని క. పెనీ ప్రొప్రయిటర్లలో ఒకరగు శ్రీ రామనాథన్ (హిందూసభ సెక్రటరి) గారికి రు50లు, వడ్డించారు.

* * *

ఈ మధ్య నెల్లూరు మాడర్న్ హోటల్లో బెజవాడనుండి ఒక ఆర్టిస్టు దిగి ప్రక్క చిపుకులవారింటి అమ్మాయి తాలూకు నగలను మంచిగానే లప్టాయించి, రైలెక్కి మద్రాసులో అమ్మి దర్జాగా ఖర్చు పెట్టుకుని బెజవాడ చేరాడు. బెజవాడ పోలీసు. ఆయుస్టోకును అప్పుడు నెల్లూరుకు తెచ్చింది. మన పోలీసు దర్యాప్తులో వుంది.

## 50 ఏళ్ళ క్రితం ఈ వారం

### పల్లెలు

### గూడూరు వార్తలు

5-7-42తేది దేశిరెడ్డి శేషరెడ్డి గారి "శారదాముద్రణాలయం""ప్రజాదృష్టి"అనే వారపత్రికల ప్రారం భోత్సవం "మాగురువు"మాదు బం ధువు. మా సచివుడు. మా సఖుండు"మా దైవంబైన ఆర్.గెలిటి దొరగారిచే అత్యంత వైభవంగా జరుపబడెను. లక్ష్మీనారాయణ రెడ్డి, గ్రిద్దలూరు చలపతినాయుడు గారలు పత్రికోద్దేశముల గూర్చిన్నీ, గెలిటి గారి బ్రాడ్కాస్టరుకు విచారాన్ని వెలిబుచ్చ దుస్సా మొల్లాడిరి. దేశిరెడ్డిగారు ఒదగారి గుణగణాల సంస్తుతిస్తూ, విరిమార్పు రైతాంగానికి తీరని లోటు అని తన విచారాన్ని వెలిబుచ్చిరి.

-రమణయ్య

### నెల్లూరు చింతామణి

గత 30తేది సుబ్బిశెట్టిగారి చింతామణి కలెక్షన్, చట్టప్రకారం రు885లు, ఇందులైన ఖర్చులు లెక్కప్రకారం రు690లు. -తెలిసినవారె!

### ఉదయగిరి-స్కూలు

వాబుదొర ,చంచయ్యనాయుడు, డాక్టరుగార్ల కృషితో బీదవిద్యార్థుల నిధిని సమకూకుస్తున్నారు. పేదపిల్లలకు అర్థజీతం. జూలై 11వతేది మరొక ప్రవేశ పరీక్షగూడా వుంది. ఎక్కువమంది పిల్లలు జేరి మిడిల్ స్కూలు నిలబడేట్టు చూడండి. పాపం!హెడ్‌మాస్టరు ఎంతో శ్రద్ధతో కృషిజేస్తున్నారు.-ఒక విద్యార్థి.

### బుచ్చి హరికథ

కథ ఎట్లావున్నా, కథకుడి అదృష్టం ముక్కందాయఫలాసున్నది రెండువందలు వసూలు జేసి ఇవ్వడమే. గాక యింకా దొంగభక్తులుగూడా యథోచితం సమర్పింమ కొంటున్నారు.

# చట్టాన్ని ద్వేషించేవారే పోలీసు వ్యవస్థనూ ద్వేషిస్తారు !

ఇటీవల నెల్లూరులో జరిగిన ఆర్.టి.సి. కార్మికుల ఆందోళన, పోలీసు కాల్పులు హైదరాబాద్‌లో వున్న నెల్లూరీయులను చాలా విచార పరిచాయి. నేటి పరిస్థితులలో పోలీసు ఉద్యోగం ఎంతో క్లిష్టమైనది. పౌరులు చట్టాన్ని గౌరవించి మసలినప్పుడు, పోలీసులూ వారిని గౌరవిస్తారు. చిన్నవిషయాల మీద వాగ్వివాదం, శాంతి భద్రతలకు విఘాతం కలిగించడం శోచనీయం. చట్టాన్ని ద్వేషించే వారే పోలీసు వ్యవస్థనుకూడా ద్వేషిస్తారు. పోలీసు వారుకూడా చట్టపరిధిని గుర్తుంచుకొని, ఓర్మి వహించి, పై అధికారుల ఆదేశాల మేరకు విధి నిర్వహించినట్లయితే వారి ప్రజా సంబంధాలు బాగుంటాయి. పోలీసులు కూడా నాయకులకు తాము రక్షణ కల్పిస్తున్నంత మాత్రాన, ప్రభుత్వం మొత్తం పోలీసు వ్యవస్థ ద్వారానే నడుస్తుందనుకోవడం పొరపాటు.

అధికారం ఎంతో విలువైనది దానిని కొన్ని నిబంధనలకు లోబడి వినియోగించుకుంటేనే విలువ సార్థకత! పోలీసులకు అందరికంటె ఎక్కువ సంయమనం వుండాలి.

రావూరి సురేంద్రనాథ్,
ప్రజాసంబంధాల అధికారి
రాష్ట్రపోలీసు ప్రధాన కార్యాలయము,
హైదరాబాదు.

### ఆర్టీసి రగడపై

### అతి చక్కని విశ్లేషణ

నెల్లూరులో ఇటీవల జరిగిన ఆర్టీసి కార్మికుల రగడ, పోలీసుల స్వైరవిహారం గురించి 26-6-92 తేది జమీన్‌రైతు మొదటి పేజీలో సణుగుడు శీర్షికలో చక్కగా వ్రాశారు. ఇంత

## జనవాణి

నిష్పక్షపాతంగా వ్రాసిన పత్రిక మరొకటి లేదంటే అతిశయోక్తికాదు. రక్షణ వ్యవస్థపైనా, రవాణా వ్యవస్థపైనా ప్రజలకున్న సదభిప్రాయం అంతంత మాత్రమే. నాయకులమీద కూడా ప్రజలకు ఏమంత మంచి అభిప్రాయం లేదు. గోటితో పోయే వ్యవహారాన్ని గొడ్డలిదాకా తెచ్చేందుకు ప్రతిపక్షాలు కనిపెట్టుకుని ఉన్నాయి. క్రమశిక్షణ మెలగమంటే ఉద్యోగికి కోపం వస్తుంది. మెలగమని చెప్పిన వాడికి ప్రెస్టేజి వస్తుంది. ఆర్టీసి సమస్యని ప్రతిపక్షాలు పోటీపడి పెద్దది చేశాయి. అధికార పక్షనాయకులు, ఎంపీలు, ఎం.ఎల్‌ఏలు, చొరవ తీసికొని పనిచేయక పోవడం బాధాకరం.

ట్రాఫిక్‌ను క్రమబద్ధం చేయాల్సిన బాధ్యత పోలీసుల పై ఉంది. ట్రాఫిక్‌ను సరియైన స్థితిలో ఉంచుకొనవలసిన "సివిక్ సెన్సు"ఆర్టీసి వారికి ఉండాలి. ప్రభుత్వోద్యోగులుగా ఇరుపక్షాలూ బాధ్యత వహించాలి.

వాస్తు రామచంద్ర
నెల్లూరు.

### బోర్డులపై నంబర్లు వ్రాయండి!

ఇటీవల నెల్లూరు పట్టణంలో వీధిపేర్లతో బోర్డులు పెట్టారు. ఇంత

కొరవ 8 పేజిలో



CARRINA

CROWN-TV
With Technical assistance from NEC Japan
అథరైజ్డ్ డీలర్, నెల్లూరు, ప్రకాశం జిల్లాలకు
స్టీరియో సౌండ్స్ ఇందిరాగాంధీ బిల్డింగ్స్ ట్రంక్‌రోడ్, నెల్లూరు
ఫోన్ 5428

## సింహపురి

# సినిమా హాళ్ళపైన యువజన సంఘాల నిఘా!

అసభ్య, అశ్లీల, బూతు సన్నివేశాలతో, ద్వంద్వార్థాల సంభాషణలతో ప్రేక్షకుల బలహీన తలను రెచ్చగొట్టి సొమ్ముచేసు కోవాలని ప్రయత్నించే చిత్ర నిర్మాతల పట్ల యుద్ధం ప్రకటిస్తామని, కేంద్ర ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యుడు, జాతీయ యువజన కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి శ్రీ



సెన్సార్ బోర్డు సభ్యుడుగా నియమితుడైన కె.జగదీశ్వర రెడ్డిని పూలమాలలతో ముంచెత్తుతున్న అభిమానులు

పి. సుధాకర్ రెడ్డి హెచ్చరించారు. 4 తేది రాత్రి టౌన్ హాల్‌లో, సెన్సార్ బోర్డు సభ్యుడుగా నియమితులైన శ్రీ కె. జగదీశ్వరరెడ్డికి అత్యంత కోలాహలంగా, ఆడంబరంగా, అట్టహాసంగా జరిగిన అభినందన సభలో సుధాకర రెడ్డి ఆవేశపూరిత ప్రసంగం చేశారు. ఆ సభలో మైకు చేత పట్టుకొని మూడు నిముషాలు మాట్లాడ గల్గింది - సుధాకర రెడ్డి ఒక్కరే! యువజన సంఘాలు ఏర్పరచి, సెన్సార్ కాని చిత్రాలను, సెన్సార్ కత్తిరించిన సన్నివేశాలను ప్రదర్శించే సినిమా హాళ్ల భరతం పడ్తామని; సెన్సార్‌కు ఒక కాపీ చూపించి, ఆ తర్వాత వేరే కాపీని ప్రదర్శిస్తున్న నిర్మాతలను కఠినంగా శిక్షిస్తామని కూడా సుధాకరరెడ్డి హెచ్చరించారు.

ఈ సభను అధ్యక్షించింది - ఎమ్మెల్యే శ్రీ జె.కె.రెడ్డి జగదీశ్వరరెడ్డికి వచ్చిన పదవి చిన్నదే అయినా, ప్రజాసేవకు దీన్నొక మహత్తర అవకాశంగా వాడుకోవాలని సూచించారు. కళ్యాణి ఫిలింస్ సర్వాధికారి శ్రీ ప్రసన్నకుమార రెడ్డి, జగదీశ్వర రెడ్డిని అభినందించారు. సినీ నటి యమున, తాను బూతుకు దూరంగా వుంటానని ప్రకటించింది.

సభలో జగదీశ్వర రెడ్డికి పడిన పూలమాలల సంఖ్య అనంతం. ఎలుక తోక నుంచి ఏనుగు తొండమంత సైజు వరకు వర్షంలా కురిసిన వందలాది మాలలు మోయలేక జగదీశ్వర రెడ్డి భుజం వంగిపోయింది. తెరపై మిలమిల మెరిసే తారల సందర్శనోత్సాహులై వచ్చిన -జనం తక్కిన వారికి మాట్లాడే అవకాశమే ఇవ్వలేదు. పోలీస్ లాఠీలు ఝుళిపించాల్సిన పరిస్థితి వచ్చేట్టుం దింది, టౌన్‌హాలులో జనసంఖ్య చూస్తే! జగదీశ్వర రెడ్డి అభిమాన సందోహపు కేరింతలతో హాలు దద్దరిల్లిపోయింది.

### ఆంధ్రాబ్యాంక్ అవార్డ్ స్టాఫ్ సభ

ఆంధ్రబ్యాంక్ అవార్డ్ స్టాఫ్ సంఘం నెల్లూరు జోన్ మహాసభలు 5 తేది జరిగాయి. నెల్లూరు జనరల్ మేనేజరు శ్రీ జె. శంకర రావు గుప్త, నెల్లూరు బ్రాంచి ఛీఫ్ మేనేజరు శ్రీ వై. చంద్రహాస్ రెడ్డి, సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ కమాలుద్దీన్ సురాని, ప్రధాన కార్యదర్శి డి. మోహన్

కొరవ 11 పేజిలో

## సణుగుడు

* కలకాలం జిల్లాప్రజల తలపుల్లో నిల్చిపోతాడు – కలెక్టర్ రాజు
* ఈ విచ్చలవిడి అవినీతికి అసలు ఆయువు ఎక్కడుంది?

కలెక్టర్ శ్రీ కె. రాజా బదలీ వార్తలు విన్పడుతున్నాయి. అందులో వింతేమీ లేదు. ఆయన వచ్చి మూడేళ్లు ఎప్పుడో దాటి పోయింది. సరిగ్గా చెప్పాలంటే మూడు సంవత్సరాలా పదకొండు నెలలు. సాధారణంగా ఏ కలెక్టరూ మూడేళ్లకు పైబడి ఒకే జిల్లాలో వుండడం జరగదు. ఇంత సుదీర్ఘ కాలం వుండి కూడా అందరికీ మంచిగా, వివాదరహితంగా వుండగలగడమే రాజాగారి ప్రత్యేకత. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత నెల్లూరు జిల్లాకు వచ్చిన ఏ కలెక్టరూ మూడేళ్లకు మించి నెల్లూరులో పనిచేయలేదు. సుజాతారావు, సి. అర్జున రావుగారలు మాత్రం దరిదాపు 3 సంవత్సరాలు కలెక్టర్లుగా వుండినారు. ఈ నలభై ఐదేళ్లలో నెల్లూరుకు 36 మంది కలెక్టర్లు వచ్చి వెళ్ళారు. అంటే జిల్లాలో కలెక్టర్ల సగటు పదవీ కాలం కేవలం పదిహేను నెలలు మాత్రమేనన్నమాట. ఒక్క 1947 సంవత్సరంలోనే ముగ్గురు కలెక్టర్లు మారారు. ఆ తర్వాత హెచ్. సాంబమూర్తి, యు.కె.రే, టి. మునివెంకటప్ప, కె. మురళీధర్, లక్ష్మీపార్థసారధి భాస్కర్, ప్రశాంత మహాపాత్ర వంటి కలెక్టర్లు కనీసం ఒక్క సంవత్సరం కూడా పనిచేయలేదు. స్వాతంత్ర్యం వచ్చిన తొలి దశాబ్దంలో - 1947 - 57 ల మధ్య కలెక్టర్ల బదలీ చాలా స్పీడుగా జరిగింది. ఆ పదేళ్లలో మారిన కలెక్టర్ల సంఖ్య 12.

ఆటీవలికాలంలో చూసినా 1977 - 87 ల మధ్య 10 మంది కలెక్టర్లు మారారు. సి. అర్జున రావు, టి. మునివెంకటప్ప, టి. గోపాలరావు, కె. మురళీధర్, టి. మునిరత్నం, హెచ్.కె.బాబు, కె. సుజాతారావు, జన్నత్ హుస్సేన్, లక్ష్మీపార్థసారధి భాస్కర్, డాక్టర్

**డోలేంద్ర**

ప్రశాంత మహపాత్ర ఈ దశాబ్ద కాలంలో కలెక్టర్లుగా వ్యవహరించారు. ఈ దృష్టితో చూసినపుడు నెల తక్కువ నాలుగేళ్ల పాటు నెల్లురు జిల్లాలో కలెక్టరుగా పనిచేయడం ఎంత కష్టసాధ్యమైన విషయమో అర్థం చేసుకోవచ్చు.

కేవలం కాల పరిమితే కాదు, శ్రీ రాజా కలెక్టరుగా వచ్చినప్పటి నుంచి జిల్లాలో పెను మార్పులు తటస్థించాయి. వచ్చిన కొద్ది కాలంలోనే శ్రీ జనార్ధన రెడ్డి పిసిసి అధ్యక్షులైనారు. రాజకీయంగా నెల్లూరుకు పునఃప్రాభవం ప్రారంభమైంది. ఆ తర్వాత అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి . ప్రభుత్వం మారింది. కాంగ్రెస్

కొరవ 12 పేజిలో

# వేమన దృష్టిలో మనిషే దేవుడు!

వేమన రాసింది వేయి పద్యములన్నది ఆయన చెప్పిన మాటే! సి.పి. బ్రౌన్ పద్యాల సంకలనం (ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ ప్రచురణ) లో 1215 పద్యాలున్నవి.

ఆ మధ్య నెల్లూరు కవిత్రయ జయంత్యుత్సవాలలో సన్మానం పొందిన శ్రీశ్రీ, ఆ వేదికమీద " నా దృష్టిలో కవిత్రయమంటే తిక్కన, వేమన,

## వేమన్న తత్వ సందర్శనం

గురజాడ కవులని" చెప్పారు. ప్రజల భాషలో కవిత్వం చెప్పిన ప్రజాకవులు గాబట్టి ఆయన ఆ విధంగా చెప్పారు. రెండేళ్ళ క్రితం విజయవాడ సాహిత్య గోష్టిలో ప్రసంగిస్తూ సుప్రసిద్ధ సినిమా కవి ఆరుద్ర గారు వేమన పద్యాల్లో మార్క్సిజం బీజ మాత్రంగా కనిపిస్తోందని చెప్పారు. ఆచార్య ఆత్రేయ వేమన జ్ఞానమార్గాన్నే అనుసరించినట్లు చెప్పవచ్చు. ఆయన పెక్కు సినిమాలకు రాసిన సంభాషణల్లోనూ, పాటలలోనూ "మమత" "మనసు" లకు సంబంధించిన ప్రయోగాలు కొల్లలుగా ఉంటాయి. అంతే కాదు. వేమన సమర్థించిన జన్మాంతరాన్ని ఆత్రేయ పుణికి పుచ్చుకున్నారు. జీవికి పునర్జన్మ దేనికంటే జీవి సంస్కారవంతుడు కావడానికనేది ఒక అభిప్రాయం.

సి.పి.బ్రౌన్ క్రోడీకరించిన సంకలనంలో వేమన తాత్విక చింతన, మూడు భాగాలుగా చూడవచ్చు -ఒకటి ఆస్తిక హేతుతత్వం, రెండు వేమన అనుభవాను భూతులు, మూడు జ్ఞానబోధకు సంబంధించినవి.

వేమన విశ్వ రోపాసకుడని చెప్పడానికి బ్రౌన్ సంకలనం లోని 24పద్యమే సాక్ష్యం.

"ఏక బ్రహ్మము నిత్యము,
వైకల్పికమైన యట్టి వస్తువులెల్లనని,
ఏకత్వంబని యెరిగిన, శోకములే కల్ల
ముక్తి సులభము వేమా"

అందరికీ దేవుడు ఒక్కడే నన్నది నిజమంటాడు వేమన. అంతేకాదు. ఈ పద్యంలో అధ్యాత్మికంగానూ సామాజికంగానూ భిన్నత్వంలో ఏకత్వం బోధిస్తున్నాడు కవి. సకలమానవుల క్షేమం కోరి ఏది చేసిచూపితే సకల జనామోదం పొందుతుందో అదే మానసిక సంతృప్తినిస్తుంది. ఆత్మానందమూ అదే. ఏకరక్తబంధువులైన మానవుల్లో మతాలేమిటి, కులాలేమిటి, వర్గ వ్యత్యాసాలేమిటి, తగాదా లేమిటి? ఒక కార్యం సాధించాలంటే వివిధరకాలైన సాధన సంపత్తిని ఒక చోట ఎలా చేర్చుకుంటామో, భిన్నత్వంలో ఏకత్వం యెరిగి మెలగ మంటాడు. దీని వల్ల భవబంధములు ( ప్రాపంచికమైన చిక్కులు) తొలగి పోతాయంటాడు వేమన. ఆ విధంగా ముక్తి (విముక్తి) సులభ సాధ్యమంటాడు వేమన. పగవారు లేని వారికే మోక్షం సిద్ధిస్తుంది. ఆ తత్వాన్నే ఎన్నుకోమంటాడు. పది మందిలో పరమాత్ముడుంటాడన్న నానుడి ఈ పద్యంలో అంతర్లీనమై ఉంది.

ముక్తి లేక మోక్షం పొందాలంటే ఏది మార్గం అనే మీమాంసలో వేమన చెప్పిన ఒక మార్గం ఎంత ఆధునికంగా ఉందో చూడండి.

"సర్వము దానని తెలిసిన, నిర్వాహకి
గాక ముక్తి నిలుపగవశమా
యుర్విల్ల, దానుతిరగిన, పర్వత
బిలజలధులందు బడినను వేమా"

గిరులు, సాగరులు, కంకేళికా మంజరులు, ఝురులు నాసోదరులు" అంటాడు మహాప్రస్థానంలో శ్రీశ్రీ. మానవుడికి తోబుట్టువులైన ఈ ప్రకృతి శక్తులన్నిటికీ సన్నిహితుడై వాటిని స్వాధీనం చేసుకున్నాడు. మానవుని శక్తి అజేయం. అతని కృషి జాతి సంపదను సృష్టిస్తుంది. అన్ని రంగాలలో అభివృద్ధికి మానవుని తపస్సు సంకల్ప బలం

### గ్రంథపరిశీలకుడు

**బి. వెంకటసుబ్బయ్య**

కర్మాచరణ ఇవే ప్రధానం. అట్లా కాకుండా "నీ శక్తికి విలువ లేదు", "నీ యత్నం పనికిరాదు" సకలా తీత శక్తి ఒకటుందే" దానికి మోకరిల్లమని" వేమన చెప్పడం లేదు. సర్వ శక్తులూ నీ యందే ఉండగా, వేరే దానికోసం ప్రపంచమంతా గాపుకేకలు పెడుతూ, పర్వత గుహలు తిరుగుతూ, సముద్రపు లోతులను గాలిస్తూ తిరిగినందువల్ల ప్రయోజనం లేదంటాడు వేమన. బహుశా ఇటువంటి పద్యాలను చూచే ఆరుద్ర వేమన పద్యాలలో మార్క్సిజం ఉందని చెప్పిఉండవచ్చు.

మరో పద్యంలో వేదాంత రహస్యాన్ని నిర్వచిస్తూ

"కాదని యెవ్వరితోడను, వాదడ వక
తెరగు వెర్రివానింబలిని
భేదాభేదములడచిన, వేదాంత
రహస్యమెల్ల వేమన నేర్పున్"

కలవాళ్ళు, లేమితో బాధపడే వాళ్ళు తరతరాలుగా మనదేశంలో ఉన్నట్లు ఎన్నో చారిత్రక ఆధారాలు చెబుతున్నాయి. వారి మధ్య వైరుధ్యాలూ ఉండేవి. వీరి వాదోపవాదాల్ని తలదూర్చడం కంటే సమాజం లోని అంతస్థులనూ, వ్యత్యాసాలనూ పోగొట్టడంలోనే ఉంది వేదాంత రహస్యమంతా అంటాడు వేమన.

వేమన ఆస్తిక హేతుతత్వానికి మచ్చుతునక వంటి పద్యం :

"దేవుడనగవేరె దేశమందున్నాడె
దేవితోడననెపుడు దేహమందె
వాహనముల నెక్కి వడిదోలుచున్నారు.

కొరవ 10 పేజిలో

## నిపుణులు వచ్చారు; స్థలం చూచారు; సమ్మతించారు; సర్వే మొదలు పెట్టారు!

# కృష్ణాపట్నం థర్మల్ స్టేషన్ కోరిక త్వరలో తీర బోతూంది!

కృష్ణా పట్నం థర్మల్ స్టేషన్ కోరిక తీరబోతూంది; దానితో పాటే కృష్ణాపట్నం రేవు నిర్మాణమూ జరిగేట్టుంది. ఎన్ని దశాబ్దాల నుంచో గగన కానుమంగా వుండి పోతుండిన ఈ రెండు ప్రాజెక్టులూ ముఖ్యమంత్రి చలవ వల్ల ఆచరణకు రాబోతున్నాయి.

కృష్ణాపట్నంలో థర్మల్ స్టేషన్ నిర్మాణావకాశాలు పరిశీలించ దానికి ఇటీవలనే ఒక నిపుణుల బృందం నెల్లూరు సందర్శించింది. కృష్ణాపట్నం సమీపంలో ఇందుకోసం ఎంపిక చేసిన స్థలాన్ని, రేవును కండ్లేరు ముఖ ద్వారాన్ని, వెంకటాచలం రైల్వే స్టేషన్‌ను వివరంగా పరిశీలించారు. కేంద్ర రైల్వే బోర్డు మాజీ ఛైర్మన్ శ్రీ ఆర్.కె. జైన్ నాయకత్వంలోని ఈ నిపుణుల బృందంలో విద్యుత్, అటవీ పర్యావరణ, వాతావరణ, మంత్రిత్వాలకు చెందిన అధికారాల నిపుణులు వున్నారు. వీరి అంచనాల ప్రకారం ఇక్కడే వెయ్యి మెగావాట్ల విద్యుత్ కేంద్ర స్థాపనకు అనుకూలంగా వుంది. వీలైతే ఈ 8 వ పంచవర్ష ప్రణాళికలోనే ఈ ప్రాజెక్ట్ నిర్మాణాన్ని చేరుస్తారు. ఆంధ్రప్రదేశ్‌లో విశాఖ, కృష్ణాపట్నంలు రెండింటినీ నిపుణుల బృందం సందర్శించి, నిర్మాణానికి సిఫార్సు చేసింది.

కృష్ణాపట్నం లైట్ హౌస్ నుంచి దరిదాపు నేలటూరు శివార్ల వరకు ఇందుకోసం 2 వేల ఎకరాల భూమి సేకరించబోతున్నారు. ఇందులో అధిక భాగం ప్రభుత్వ భూమి. మొత్తం ఖాళీ ప్రదేశమే. సముద్రానికి, బకింగ్ హాం కాలువకు గల మధ్య ప్రదేశంలో థర్మల్ స్టేషన్ నిర్మితమేతుంది. 25 తాసిల్దారు ఆధ్వర్యంలో సర్వే బృందాన్ని నియమించారు. భూసేకరణ మొదలైంది

ఒరిస్సాలోని తాల్చేరు గనుల నుంచి దీనికి బొగ్గు సరఫరా అవుతుంది. స్టీమర్లలో తెచ్చి, కృష్ణాపట్నం తీరు దగ్గర దించుతారు. అందువల్ల థర్మల్ స్టేషన్‌తోపాటు, రేవును అభివృద్ధి చేయడం తప్పనిసరి. ఒకసారి రేవు ఏర్పడితే, అది బొగ్గుకు మాత్రం పరిమితం కాదు. అన్ని సరకుల ఎగుమతి, దిగుమతులూ జరుగుతాయి. రేవు నిర్మాణంపై సర్వే జరిపి పనిని రెండు ప్రైవేటు కంపెనీలు ప్రారంభించబోతున్నాయి.

థర్మల్ స్టేషన్ నిర్మాణానికి దాదాపు 3 వేల కోట్లు వ్యయమౌతుందని అంచనా, రాష్ట్ర ప్రభుత్వం కొన్ని ప్రైవేటు కంపెనీలు కలిసి దీనిని నిర్మించే ప్రతిపాదన వుంది. కేంద్రం, అనుమతి మాత్రం ఇస్తుంది; నిధులేమీ ఇవ్వరు ఎన్‌టిపిసి భాగస్వామ్యమూ వుండేట్లు లేదు. అమెరికాలోని కొందరు ప్రవాస భారతీయులు దీని పట్ల ఆసక్తి చూపుతున్నట్లు వినికిడి

వాతావరణ కాలుష్య నివారణకు, తుఫాన్ల తాకిడి తట్టుకునేందుకు, నిర్మాణం ఖర్చు, ఉత్పత్తి వ్యయం తగ్గించేందుకు అత్యంతాధునిక సాంకేతిక పరిజ్ఞానం వాడబోతున్నారు.

## కృష్ణాపట్నం రేవు నిర్మాణం పట్ల కొరియా, ఆస్ట్రేలియా దేశాల ఆసక్తి

స్టేషన్‌కు అవసరమయ్యే నీటి విషయమై ఇంకా తుది నిర్ణయం జరగ లేదు. కండ్లేరు రిజర్వాయర్ నుంచి ప్రత్యేక కాలువ ద్వారా నీటిని తెచ్చే ప్రతిపాదన అంతగా ఆచరణ సాధ్యం కాదని భావిస్తున్నారు. నెల్లూరు ఆనకట్ట నుంచి, ప్రస్తుతమున్న తెల్గ కాలువల ద్వారానే నీటిని సరఫరా చేసే ప్రతిపాదన పరిశీలన వుంది. దీనవల్ల వ్యయం తగ్గుతుంది; పని త్వరగా ముగుస్తుంది.

పెద్ద పెద్ద యంత్ర పరికరాలను రైలు ద్వారా తీసుక వెళ్లడం రైలు ద్వారా తీసుక వెళ్లడం చవక, సౌకర్యం అనే ఉద్దేశ్యంలో వెంకటాచలం నుంచి కృష్ణాపట్నం వరకు రైల్వే లైను నిర్మించే ప్రతిపాదననూ పరిశీలిస్తున్నారు. దీనిపై కూడా సర్వేమొదలైంది.

రేవు నిర్మాణం విషయంలో కేంద్ర ప్రభుత్వం తన అశక్తతను తెల్పిందట. అందువల్ల రాష్ట్ర ప్రభుత్వమే. కొన్నివిదేశీ స్వదేశీ ప్రవేటు సంస్థల సహకారంతో ఈ పనిని చేపట్టాలని తలపెడుతుంది. థాపర్స్ సంస్థ మొదలు ఆసక్తి చూపింది. కృష్ణాపట్నం ప్రక్కనే వారు 50కోట్ల పెట్టుబడితో రొయ్యల ఫారం నిర్మిస్తున్నందువల్ల ఈ ప్రాంతంలో పరిచయాలున్నాయి. అయితే ఎందువల్లనో అది అమలు కాలేదు. ఇప్పుడు ఆస్ట్రేలియా, కొరియా దేశాలకు చెందిన రెండు సంస్థలు రేవు నిర్మాణం పట్ల ఉత్సాహం చూపుతున్నాయట. తమ పెట్టుబడిలో రేవు నిర్మించి, తామే నిర్వహించడం వారి ప్రతిపాదన. త్వరలో ఈ రెండు సంస్థలకు చెందిన ప్రతినిధులు త్వరలో హైదరాబాదు వచ్చి, రాష్ట్ర ప్రభుత్వంతో చర్చలు జరుపనున్నారు. అవి ఫలించక పోయినా రాష్ట్ర ప్రభుత్వమే స్వయంగా ఏమి నిర్ణయానికి పూనుకోవటం తప్పనిసరి. లేకుంటే థర్మల్ స్టేషన్ స్థాపన వీలు కాదు.

ఈ రెండు ప్రాజెక్టుల నిర్మాణమూ పూర్తయితే, నెల్లూరు జిల్లా పారిశ్రామికంగా అభివృద్ధిచెందడానికినాంది ప్రస్తావన జరుగుతుంది. మద్రాసుకు అనుబంధంగా రేవు ఎంతో విస్తృతమయ్యే అవకాశం వుంది. బరైటీస్, వంటి ఖనిజాలు ఎగుమతులకు ఇది కేంద్రమౌతుంది.

ముఖ్యమంత్రి శ్రీజనార్దనరెడ్డి ఈ రెండు ప్రతిపాదనలనూ శరవేగంతో పరిశీలించి, ఆమోదముద్ర వేసి, శంకుస్థాపనాది కార్యక్రమాలు పూర్తిచేయగల్గితే ఆయన పదవి సార్థకమౌతుంది; నెల్లూరు జిల్లాప్రజల స్మృతులలో చిరకాలం నిల్చిపోతుంది.

ఈ ప్రాంతంలో భూముల క్రయ విక్రయాలు వివాదాస్పదంగా వున్నాయి. హైదరాబాదుకు చెందిన ఒక పెద్ద సంస్థ రొయ్యల ప్రాజెక్ట్ కోసం 300 ఎకరాలు కొని, నిబంధనలకు విరుద్ధంగా రిజిస్ట్రేషన్ చేసిందట. అధికార్లు ఇక్కడ మరో కుంభ కోణం ఏర్పడకుండా జాగ్రత్త పడాలి!

## బ్రాహ్మణపల్లిసారాయి పేచీఇంకానానుతూనేవుంది!

బ్రాహ్మణ పల్లె నాటుసారా బట్టీలపై ఎక్సైజ్ దాడి ఉదంతంలో ఏర్పడిన ప్రతిష్టంభన ఇంకా కొనసాగుతూనే వుంది. అంకయ్య గౌడ్ తనను అన్యాయంగా ఇబ్బంది పెడుతున్నారనే ధోరణిలోనే అధికారులను విర్విస్తున్నాడు. గతవారంలో, దాడి జరిగిన వెంటనే జరిగిన రాజీ చర్చల ప్రకారం తాను ఇవ్వవలసిన ప్లాస్టిక్ సంచులు నింపే మెషిన్లు గౌడ్ ఇంకా స్వాధీనం చేయలేదు. ఉన్నతాధికారులు ఎంత ప్రయత్నం చేసినా పట్టువిడవడం లేదు.

దాడి సమయంలో ఈ రెండు యంత్రాలూ పనిచేస్తుండినాయని, తమపై దౌర్జన్యం జరగడం వల్ల వాటిని తీసుక రాలేక పోయామని అధికారుల వాదం. దీనిని అంకయ్య గౌడ్ అధికారికంగా తిరస్కరించి, అనధికారికంగా అంగీకరిస్తున్నాడు. తన దగ్గర మెషిన్లుండిన మాట నిజమే కాని, వాటిని తాను రెండు నెలల నుంచి పని చేయించడం లేదని; ఇప్పుడవి తన దగ్గర లేవని గౌడ్ గారి వాదం. వ్యక్తిగత సంభాషణలలో మాత్రం తన దగ్గరున్న మెషిన్లు ఎందుకు స్వాధీనం చేయాలని ప్రశ్నిస్తున్నాడు! అధికారులు ఎన్ని రకాలుగా చెప్పినా గౌడ్ వినిపించుకోవడం లేదు.

గౌడ్ వాదంలోనూ హేతు బద్ధత వుంది. తాను సారాయి కాస్తున్న మాట నిజమే కాని, జిల్లాలో తనతో పాటు మరి ఇద్దరు ముగ్గురు తన కంటే అధిక మొత్తంలో దొంగ సారాయి కాస్తున్నారని ఎక్సైజ్ శాఖకు తెలిసినా, ఇప్పటికీ ఎందుకు చర్య తీసుకోవడం లేదు అన్నది అతని మొదటి ప్రశ్న. తాను వాడేది చిన్న మెషిన్లు మాత్రమే నని, ఇతరులు ఇంకా పెద్ద మెషిన్లు పెట్టి సారాయి ఉత్పత్తి చేస్తున్నారని గౌడ్ అంటాడు. లంచాల క్రింద మేశిచ్చిన లక్షల మొత్తాలు రాబట్టుకోకుండా మెషిన్లు ఇస్తే నా నష్టం పూడేదెట్లా అనేది ఆయన రెండవ ప్రశ్న. ఇంకొక ప్రక్క, తనపై కక్షతో, తన మామూలు అంగళ్లమీద కూడా దాడులు జరుపుతున్నారని, వ్యాపారం చేసుకోనివ్వడం లేదని, దీనివల్ల తనకు పెద్దమొత్తంలో ఆదాయం తగ్గిపోతున్నదని గౌడ్ వాదిస్తున్నాడు. తనను ఇంత ఏడ్పించుకతినే వారికి తానెందుకు మెషిన్లు ఇవ్వాలంటున్నాడు. ఈ ప్రతిష్టంభన ఇట్లానే కొనసాగుతున్నది. అధికారులకు ఏమి చేయాలో అర్థం కాక జుట్టు పీక్కుంటున్నారు.

## రాజీ ఒప్పందం కుదిరినా మెషిన్లు స్వాధీనం కాలేదు!

ఇదిట్లా వుంటే బ్రాహ్మణ పల్లి సారాయి బట్టీలపై 26తేది జరిగిన దాడి సారాయి వ్యాపారుల మధ్య వున్న స్పర్ధల ఫలితమేనని చెప్తున్నారు. నెల్లూరుకు చెందిన కాంట్రాక్టర్లు గౌడ్ సారాయి బట్టీలపై వివరాలు సేకరించి, ఒక సర్కిల్ ఇన్స్‌పెక్టరు ద్వారా అధికారులకు సమాచారం అందించారట. బ్రాహ్మణపల్లె సారాయి నెల్లూరుకు చేరడంతో తమకు నష్టం వస్తున్నదన్నది వారి ఫిర్యాదు. అధికారికంగా ఫిర్యాదు అందడంతో విధిలేక వీరు దాడికి సంకల్పించారట. అయితే తిన్నరుణం తీర్చుకోవడానికి, దాడికి బయల్దేరే ముందు మధ్యాహ్నం 2గంటల సమయంలో అంకయ్య గౌడ్ నెల్లూరు ఇంటికి ఫోన్ చేసి తాము 4గంటలకు వెళ్తున్నామని, ఈలోగా జాగ్రత్త పడమని చెప్పారట. అయితే సమయానికి బ్రాహ్మణ పల్లెకు ఫోన్ లైను దరకక, జాగ్రత్త పడలేక పోయారు. రాత్రి వరకు ఆగి వుండినా ఇంత రాద్ధాంతం వుండక పోను కదా అని బాధపడుతున్నారు.

జిల్లాలో ఈ సంఘటన ఇంత పెద్ద సంచలనం సృష్టించినా మద్రాసుకు జరిగే ఎగుమతి మాత్రం నిరంతరాయంగా జరిగి పోతున్నది. ఆపేవారు లేరు, ఆపితే ఆగేవారూ లేరు. కలెక్టరు సైతం ఈ విషయంలో నిస్సహాయులైనట్లున్నారు.

ఇంత పచ్చిగా ఎక్సైజ్ అధికార్ల అవినీతిపై చర్చలు జరుగుతుంటే కనీసం దానిపై విచారణ జరపాలన్న ఆలోచనకూడా ఎవరికి రావడంలేదు; చర్యతీసుకుందామన్న పయత్నం చేయడం లేదు. ఏఏ అధికారి సారాయి వ్యాపారస్తుల దగ్గర ఎంతెంత లంచం తిన్నదీ బహిరంగ చర్చకే వచ్చింది; పత్రికలలోనూ వాటి వివరాలు వెల్లడౌతున్నాయి. ఎక్సైజ్ అధికార్లు లంచాలు తింటారన్నది కొత్తగా తెలిసిన విషయమేమీ కాకపోయినా, ఇంత గబ్బు రేగినప్పుడైనా ఇక ప్రభుత్వం చర్యతీసుకోకుంటే ఇక ప్రభుత్వానికి విలువేముటుంది? ప్రజల్లో చులకనైపోలేదా? ముఖ్యమంత్రిగారు నేరుగా జోక్యం చేసుకొని ఇతర శాఖల ఉన్నతాధికారుల చేత దర్యాప్తు జరిపించి కఠినమైన చర్యలు తీసుకోవడం అవసరం. కనీసం తాత్కాలికంగా నైనా ఈలోగా సార వ్యాపారానికి స్వస్తి పల్కేటట్లు చర్యతీసుకోవడం అవసరం.

ఈ సంఘటన తర్వాత అంకయ్యగౌడ్‌కు, ఆయన అనుచరులకు ఉన్న తుపాకి లైసెన్సులను రద్దుచేయమని పోలీసు శాఖ సిఫార్సు చేసింది. గౌడ్

కరవ 7 పేజీలో

## నెల్లూరు ముచ్చట్లు

### విమర్శకుడు

**గోపాలరెడ్డి గారిని కలుసుకున్న అద్వానీ**

30 తేది బి.జె.పి. జిల్లా మహా సభల సందర్భంగా నెల్లూరుకు విచ్చేసిన పార్లమెంట్ ప్రతిపక్ష నాయకుడు శ్రీ ఎల్. అద్వాని గౌరవ పూర్వకంగా డాక్టర్ బెజవాడ గోపాల రెడ్డి గారిని కలుసుకొని వారితో అరగంట సేపు గడిపారు. రాజకీయాలు తప్ప ఇతర విషయాలు మాట్లాడుకున్నారు. గోపాలరెడ్డి గారు కబుర్లు చెప్తుంటే అద్వాని వింటూ అప్పుడప్పుడు ముక్తసరిగా రెండు మాటలు మాట్లాడినారు.

తాను కలుసుకున్న పెద్దవారిలో మొదటివారు శ్రీ మొరార్జీ దేశాయి అని, ఆయన్ను బొంబాయిలో చూశానని; రెండవ వారు మీరని అద్వాని గోపాలరెడ్డిగారితో అన్నారు. చివర్న గోపాలరెడ్డి గారు అద్వానిని మంచి [illegible]తో సత్కరించి హార్దికంగా వీడ్కోలు చెప్పారు. అద్వాని వెంట శ్రీ జె.వి. [illegible] వుండినారు!

**కలెక్టరు బదలీ?**

జిల్లా కలెక్టరు శ్రీ కె.రాజా 12తేది నుంచి ప్రత్యేక శిక్షణ నిమిత్తం బెంగుళూరు వెళ్తున్నారు. మూడువారాల సుదీర్ఘ ట్రైనింగ్ కార్యక్రమం అది. శిక్షణ నుంచి తిరిగి వచ్చే లోగానే ఆయనకు బదలీ ఉత్తర్వులు రావచ్చు నని వదంతి. ఇంకా ధృవ పడలేదు. కాని ముఖ్యమంత్రి రాజాగారిని వదలుకుంటాడా అన్నది ప్రశ్న.


## వేలం ప్రకటన

కాలంపరిమితి గడిచినప్పటికీ విడిపించని వద్దులు

1.శ్రీ ధర్మిచంద్, పాన్ బ్రోకరు పి.[illegible] నెం.11.రు డోరు నెం.177. బజారు వీధి తిరుపతి వారి తాలూకు కాలపరిమితి గడచినప్పటికి విడిపించని 01-01-91నుండి30-06-91వరకు గల నెం.3402నుండి 5373వరకు గల వద్దులు 29-07-92వ తేదీన ఉదయం10.00A.M.నుండి డోరు నెం.177 బజారు వీధి తిరుపతిలో బహిరంగముగా వేలము వేయబడును.

2.శ్రీమతి శాంతి [illegible] పాన్‌బ్రోకరు, పి.బి.యల్.నెం. 82, డోర్ నెం.177 బజారు వీధి, తిరుపతి వారి తాలూకు కాలపరిమితి గడిచినప్పటికి విడిపించని 09-02-91నుండి 30-06-91వరకు గల నెం.2193నుండి 2539వరకు గల వద్దులు 29-07-92వ తేది మధ్యాహ్నం 2.00P.M. గంటల నుండి డోరు నెం.177. బజారు వీధి తిరుపతిలో బహిరంగముగా వేలము వేయబడును.

3.శ్రీ వర్మిచంద్ శాంతికవర్ చౌదరి ,పాన్ బ్రోకరు పి.బి.యల్ నెం.89. డోరు నెం.177బజారు వీధి తిరుపతి వారి తాలూకు కాలపరిమితి గడిచినప్పటికి విడిపించని 9-01-91నుండి 29-06-91వరకు గల నెం.4187 నుండి4970వరకు గల వద్దులు 30-07-92వ తేది ఉదయం 10.00 A.M.నుండి డోరు నెం.177బజారు వీధి, తిరుపతిలో బహిరంగ వేలము వేయబడును.

4.శ్రీధర్మిచంద్ &సన్స్ , పాన్ బ్రోకరు. పి.బి.యల్ నెం.7గడోరు నెం. 177బజారు వీధి. తిరుపతి వారి తాలూకు కాలపరిమితి గడిచినప్పటికి విడిపించని 07-01-91నుండి 30-06-91వరకు నెం.5575 నుండి 6324వరకు గల వద్దులు 30-07-92వ తేది మధ్యాహ్నం 2.00 గంటల నుండి , డోరు నెం177 బజారు వీధి తిరుపతిలో బహిరంగముగా వేలము వేయబడును.

5.శ్రీడి. శాంతిలాల్ చౌదరి &సన్స్ పాన్ బ్రోకరు పి.బి.యల్ నెం.77 డోరు నెం.39, బజారు వీధి, తిరుపతి వారి తాలూకు కాలపరిమితి గడచినప్పటికి విడిపించని 06-8-90నుండి 24-06-91వరకు గల నెం.1730నుండి 2155వరకు గల వద్దులు 31-07-92వ తేదిన ఉదయం 8.00A.M.గంటల నుండి డోరు నెం.39బజారు వీధి, తిరుపతిలో బహిరంగంగా వేలము వేయబడును.

6.శ్రీశాంతిలాల్ సొబాగ్ కవర్ చౌదరి ,పాన్ బ్రోకరు పి.బి.యల్.నెం. 92డోరు నెం.39.బజారు వీధి. తిరుపతి వారి తాలూకు కాలపరిమితి గడిచినప్పటికి విడిపించని 06-02-91నుండి 17-06-91వరకు గల నెం.940 నుండి 1012 వరకు గల వద్దులు 31-07-92వతేది మధ్యాహ్నం 2.00గంటల నుండి డోరు నెం.39 బజారు వీధి. తిరుపతిలో బహిరంగముగా వేలము వేయబడును.

7.శ్రీమతి శేరీబాయి . పాన్ బ్రోకరు పి.బి.యల్ నెం.23డోరు నెం. 39 బజారు వీధి ,తిరుపతి వారి తాలూకు కాలపరిమితి గడచినప్పటికి విడిపించని 09-03-91నుండి 08-06-91వరకు గల నెం.99నుండి 113వరకు గల వద్దులు 31-07-92వతేదిన మధ్యాహ్నం 4.00 గంటల నుండి డోరు నెం. 39.బజారు వీధి.తిరుపతిలో బహిరంగముగా వేలము వేయబడును.

కె.వి. రామకృష్ణారావు

ప్రభుత్వము నియమించిన వేలముదారు

No-11/268-సంతపేట నెల్లూరు-524 001.


# చేపలరుణాల గోల్మాల్‌లో దోషులు సూపర్‌వైజర్లేనా ?

కో ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ చేపల గుంటల రుణాల గోల్మాల్ వ్యవహారంలో మీరాశ్రీనివాసుల చెట్టి, పెళ్ళేటి భక్తవత్సల రెడ్డి అనే ఇద్దరు సూపర్ వైజర్లు సస్పెండు చేయబడ్డారు. జనరల్ మేనేజరు, రీజినల్ ఆఫీసరు, న్యాయ సలహాదారు తదితర పెద్దల అమృత హస్తము, అంగీకారము లేకుండా జరిగే అవకాశంలేని ఈ కుంభకోణంలో ఇద్దరు సూపర్‌వైజర్లను శిక్షించడం ఏమిటి అనేది మిలియన్ డాలర్ ప్రశ్న. దీనికి సమాధానం ఇప్పుడు దొరకదు.

దీనికి సంబంధించి గమనించదగిన అంశాలు రెండున్నాయి – ప్రెసిడెంటు శ్రీ వేమారెడ్డి రామచంద్రారెడ్డి ప్రమేయం లేదు. పైగా ఈ గోల్మాల్ దర్యాప్తు, తదనంతర చర్యలకు ఆయన పట్టుదలే కారణ మంటారు. రెండవది – పార్లమెంటు, శాసన సభ్యులు, ఇతర రాజకీయ నాయకుల సిఫారసులు లేకుండా ఏ ఒక్క రుణమూ మంజూరు కాలేదు.

చేపల గుంటలకు ఎకరాకు 50 వేల చొప్పున, పదిఎకరాల వరకు, అయిదు లక్షల రూపాయల వరకు రుణం మంజూరు చేయవచ్చు. చేపల గుంటలు పెట్టే రైతు ఎక్కడైనా వుండవచ్చు; ఇక్కడ ఏ సొసైటీలోనైనా అప్పటికప్పుడు సభ్యుడుగా చేరగానే అప్పు పొందడానికి అర్హుడవుతాడు. ఇటువంటి పోతే దొరకని ఎంతో అఘమేఘాల మీద చేసుకోవలసిన సువర్ణావకాశం మళ్లీ ఎప్పుడు వస్తుంది?

అందుకే ఎగబడ్డారు. దొరికిన వారు దొరికినంత జవురు కున్నారు!

దాదాపు కోటి రూపాయల ఒక్క వారం పదిరోజుల్లో పంపకం కావలసి వచ్చేసరికి, రుణం మంజూరుకు నియమ నిబంధనల ప్రకారం అనుసరించ వలసిన తతంగమంతా బ్యాంకి సిబ్బంది లబ్ధిదారులతో కుమ్మక్కయి ఇళ్లలోనే, హోటళ్లలోనే కూర్చుని రికార్డంతా పకడ్బందీగా తయారుచేయక తప్పలేదు. మామూలుగా అయితే దర్యాప్తులు, ధృవీకరణలు, మంజూరులు,

> **సమగ్ర దర్యాప్తు జరిపి, కఠిన చర్య తీసుకోవాలి**

రుణపంపకాలకు కనీసం నెల వ్యవధి అయినా పట్టే కార్యక్రమమంతా, క్రింది నుండి పై వరకు బ్యాంకు అధికార వర్గాల మధ్య ఫైళ్లు పరుగులు దీసి క్షణాల్లో పూర్తి అయిపొయ్యాయి. ఉదయగిరి నుండి సూళ్లూరుపేట వరకు వున్న దరఖాస్తు దారు పేర్కొన్న భూములను ఒక్క రోజులో పదిపది హేను చూడడం, రుణం మంజూరుకు అనుకూలంగా పాత తేదులతో రికార్డంతా బిగించడం, నెల్లూరులోనే కూర్చొని చేయకుంటే ఎట్లా సాధ్యమో వూహించ వచ్చు. ఈ విధంగా జర్గిగి పోయింది ఈ గోల్మాల్. ఇందులో దోషులు సూపర్‌వైజర్లు ఒక్కరే కాదు, అన్ని స్థాయిల్లో వున్న అధికార్లందరూను! ఈ కుంభకోణం గుప్పుమనే సరికి రెండో విడత పంపకం నిలిపి వేశారు. ఈ దోపిడి విషయం అప్పుడే బయటకు రాకుంటే మొత్తం ఐదుకోట్ల రూపాయలు దుర్వినియోగమై పోయివుండేవి.

శాసనసభ్యుల సిఫారసుల ప్రస్తావన తెచ్చాము. వారు తమను ఆశ్రయించిన అర్హులైన అభ్యర్థులకు సహాయం చేయమని చెప్పి వుంటారు; అక్రమంగా జేబులు నింపమని కోరి వుండరు. అసలు ఈ కుంభకోణమంతా సర్వేపల్లి మాజీ ఎం.ఎల్.ఎ గారి ఆషాడభూతి వ్యవహారం వల్ల బయట బడిందంటారు. అతను బినామి పేర్లతో ఎన్ని లక్షలకు గాలంవేశాడో తెలియదు కాని, ఈ దగా గుప్‌మనే లోపల కొంత కొట్టేసి నట్లున్నారు. చేపల రుణాలకు సంబంధించి బ్యాంకు ప్రెసిడెంటును అప్రమత్తం చేసింది కూడా ఈయన వ్యవహారమే. గోల్మాల్ వ్యవహారంలో ప్రత్యేక దర్యాప్తుకు, ఈ విషయంలో కఠినంగా వ్యవహరించడానికి జె.కె. సి.వి.లు ఒక సభలో దులిపి వదలడం దోహదం చేసినట్లుంది.

దీని మీద సమగ్ర దర్యాప్తు జరిగి, అక్రమాలకు పాల్పడిన వారందరి మీదా కఠిన చర్య తీసుకో బడాలి లేకుంటే బ్యాంకు 'సి' నుండి ఇంకెంత క్రిందకు పోతుందో చెప్పలేము.

## నెల్లూరు జిల్లాకు ద్విశతాబ్ది!

నెల్లూరు జిల్లా ద్విశతాబ్ది ఉత్సవాలు జరపాలన్న ఆలోచన ఒకటి అధికారులకు కల్గింది. 1790లో తొలి నెల్లూరు జిల్లా కలెక్టరు నియామకం జరిగింది కాబట్టి, రెండు వందల సంవత్సరాల ఉత్సవం జరిపితే ఎట్లా వుంటుందన్న ప్రతిపాదన ఉన్నత స్థాయిలోనే వచ్చి నట్లుంది. అయితే తొలి కలెక్టర్ నియామకం జరిగింది 1790లోనే అయినా, అది ఈస్టిండియా కంపెనీ నియామకం.బ్రిటిష్ ప్రభుత్వ కలెక్టర్లు ఆతర్వాత వచ్చారు. కలెక్టరేట్ నిర్మించి వందేళ్లు కూడా కాలేదు. ఈ విషయమై పలు చారిత్రకాంశాల పరిశీలన జరపవలసి వుంది. అసలు [illegible] నియామకం జిల్లా ఏర్పాటు [illegible] అన్నది ప్రధాన సమస్య. [illegible] ఆచార్యులతో సంప్రదించనిదే [illegible] విషయంలో ఏ నిర్ణయము తీసు[illegible] సబబు కాదు.

## ఆఖరుకు రద్దయింది

19 తేది . డాక్టర్ [illegible] రాజశేఖర రెడ్డి గారి నెల్లూరు [illegible] రద్దయింది. తమ పత్రిక పుష్కరోత్సవం ఆగష్టు [illegible] వేసుకున్నట్లు క్రితంగా రాజగోపాలరెడ్డి పత్రికా ప్రకటన చేశారు.

ఈ రద్దు కొందరికి అనూహిత మేమీ కాదు. అయితే రద్దు నిర్ణయం ఎవరిది అనేది నిగూఢమైనది.

రాజకీయ నాయకులను పిలిస్తే సాధారణంగా ఇంతే!

## విచిత్ర వర్షం

ఎప్పుడు కురుస్తున్న వర్షం విచిత్రమైనది గానే వుంది. ఈ వూళ్ళో వుంటె ఆ వూళ్ళో వుండదు; ఆ వీధిలో కుంభవృష్టి అయితే మరో వీధిలో పెలపెటగా మండే ఎండ! వాతావరణ శాస్త్రజ్ఞుల పరిశోధన, వూహలకు కూడా అందని ప్రకృతి రహస్యం ఇది!

మొన్న 8 తేది సాయంత్రం నెల్లూరు దర్గామిట్టలో వాన జలజిన్నర

కాలం 7 పేజీలో


BEd

ANNAMALAI UNIVERSITY

92-93 ACADEMIC YEAR
ADMISSIONS, GUIDANCE AND
BEST COACHING

ఈ కోర్స్ అడ్మిషన్స్ నోటిఫికేషన్. జులై2తేనాడు అన్నీ దినపత్రికలలో వచ్చినది. ఇందు చేరుటకు గ్రాడ్యుయేట్స్. క్లాసు మార్కులతో నిమిత్తము లేకుండా అందరూ అర్హులు. ఇప్పుడే రిజల్ట్సు వచ్చిన వారు రానివారు కూడా అప్లై చేయవచ్చును. 1979 నుంచి అడ్మిషన్సు కోచింగ్ యిచ్చి ఉత్తమ ఫలితాలను సాధిస్తున్న ఏకైక విద్యాసంస్థ. ఇది 14వ బ్యాచ్. వెంటనే పర్సనల్‌గా గానీ/పోస్టుద్వారా గానీ/ ఫోన్‌ద్వారా గానీ/సంప్రదించండి.

ఆఖరు తేది14ఆగష్టు. త్వరపడి చేరండి.

బి.రామసుబ్బయ్య, ప్రిన్సిపల్

శ్రీరామ BEd/M.Ed కోచింగ్ ఇన్‌స్టిట్యూట్

17/252 తిప్పరాజువారి వీధి, నెల్లూరు.

ఫోన్ : 26144




నెల్లూరు బ్యాంక్ ఆఫ్ బరోడ శాఖాదాయం సమావేశంలో ప్రసంగిస్తున్న పార్లమెంట్ సభ్యుడు మాగుంట సుబ్బరామ రెడ్డి, రీజనల్ మేనేజర్ విఠల్ రావు, బ్రాంచ్ మేనేజర్ మనోహర్ రెడ్డి.

## నెల్లూరు ముచ్చట్లు

6 పేజీ తరువాయి

గంట పాటు, నిర్విరామంగా కురిసింది; టవున్‌లో ఇప్పటి వినుకు లేదు. అక్కడ వాతావరణమైన వర్షమంటే అక్కడి వారు గిట్టలేదు; అక్కడ వినుకు లేదంటే అక్కడి వారు విశ్వసించ లేరు. దర్గామిట్ట వర్షాన్ని అభ్యర్థిస్తూరేలు సమాచారం పుంటాపు.

6 తేది కూడా అంతే. దర్గామిట్టలో ప్రచండమైన గాలి; అది లేకుంటే కుంభవృష్టి వుండేది. ఆ రోజు టవున్‌లో అనూచని లేదు.

జిల్లాలోని అనేక ప్రదేశాలలో ఇదే విధంగా చెదురు మదురు గా వర్షం కురుస్తున్నది. కొన్ని చోట్ల దుక్కులకు అనుకూలమైన చినుకులంటున్నారు. ఏమైనా నైరుతి రుతు పవనం దాగుడు మూత లాడుతున్నది; వచ్చినట్లు వచ్చి తెలిపోతున్నది.

### యూనివర్సిటి ర్యాంకు

నెల్లూరుకు చెందిన విద్యార్థిని కుమారి చింతలపల్లి ప్రమద ఆంధ్రప్రదేశ్ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజీల ప్రవేశ పరీక్షలో వెంకటేశ్వర విశ్వవిద్యాలయం ప్రాంతానికి ప్రథమ ర్యాంక్ సాధించింది. ప్రతిభావంతులైన విద్యార్థులను ఎంపికచేసి, ప్రత్యేక శిక్షణనివ్వడానికి ఏర్పడిన కాలేజీలివి. అందులో ప్రథమ ర్యాంక్ పొందడం అరుదైన విషయమే. కుమారి ప్రమద – కలువాయి చింతలపల్లి బాలకృష్ణారెడ్డి కుమార్తె. ఆమె ఇంటర్మీడియట్ లోనూ ఫస్ట్ ర్యాంక్ తెచ్చుకోవాలని ఆశిస్తున్నాము.

### ఆశ్చర్యకరమే!

రైళ్ళు వేళకు రావడం, పోవడం అనేది గత చరిత్ర అయిపోయిన నేటి పరిస్థితుల్లో, 1 తేది నుండి విజయవాడ – మద్రాసు మధ్య ప్రవేశపెట్టబడిన పినాకిని ఎక్స్‌ప్రెస్ నెల్లూరు స్టేషన్‌కు నిమిషాలు లెక్క పెట్టుకున్నట్లు టంచన్‌గా రాకపోకలు సాగిస్తుండడం అపూర్వమే. ఆశ్చర్య కరమే, కరెక్టు టైంకు రావడం కాదు. రెండు నిముషాల ముందే వస్తున్నదా అనిపిస్తుంది. ప్రారంభమై పది రోజులైనా వేళ తప్పడం లేదు. నెల్లూరీయులు మద్రాసు విజయవాడ వైపుకు పోవడానికి అత్యంత అనుకూలమైన పగటి ఎక్స్‌ప్రెస్ ఇది. ఇదే విధంగా వేళల నిబద్ధతను నిలబెట్టు కోవాలని మా ఆకాంక్ష.

### ఒక వారం విశ్రాంతి!

దుమ్ము పొగ శబ్దం రోడ్డు ప్రమాదాల నుండి సింహపురీయులకు ఒక వారం రోజుల పాటు విశ్రాంతి లభించింది. ఆరోగ్యానికి హానికరమైన కాలుష్యం. చెవులు చిల్లులు పడేహారన్లు. రోడ్డు మీద వచ్చి పోవాలంటే ఏ క్షణంలో మృత్యువాత బడతామోననే భీతి వగైరాలకు ఏడు రోజుల పాటు అట విడుపు దొరికింది; మదపుటేనుగులవలె ఘీంకరిస్తూ, ఒడలు తెలియకుండా పరుగు దీసే లారీల సమ్మెవల్ల నెల్లూరు పౌరులకు కలిగిన లాభం ఇది. సమ్మెలు, బంద్‌ల బాధలకు ప్రజలు అలవాటు పడి వున్నారు కాబట్టి, లారీల సమ్మె వల్ల ఏర్పడిన కొరత, పెరిగిన ధరలు లెక్కలోనికి రాలేదు!

నెల్లూరులో లారీలు, టవున్ బస్సుల వీరవిహారం అరాచకంగా వుంటున్నది. బైపాస్ రోడ్డు వచ్చి లారీల బెడద తప్పినా, ఇబ్బడి ముబ్బడిగా పెరిగి పోతున్న వాహనాలకు నెల్లూరు ప్రధాన రోడ్లు చాలడం లేదు. రోడ్లు వెడల్పు చేయడం, ఆక్రమణలు ఎప్పటికప్పుడు తొలగించడం, టవున్ ప్లానింగ్ శాఖ నియమ నిబంధనలను ఖచ్చితంగా కఠినంగా అమలు జరపడం, ఈ కార్యక్రమం అమలు జరపడానికి ప్రభుత్వం ప్రత్యేక నిధులు మంజూరు చేయడం జరిగే వరకు, టవున్ ప్రజలకు ఈ అసౌకర్యాలు తప్పవు.

అప్పటికైనా పరిస్థితులు చక్క బడతాయేమో, ఇదమిత్థంగా ఒకటవ శతాబ్దం కోసం ఎదురు చూద్దాం!

### వేదాయపాళెంలో దోపిడీలు

పల్లెల్లోనే కాదు – టౌన్‌లోను దోపిడీలు, దొంగతనాలకు పరిమితి వుండడం లేదు. చోరీ జరగని రాత్రి లేదంటే నమ్మండి. వేదాయపాళెం పరిసరాలలో ప్రతిరోజూ దొంగతనాలు జరుగుతున్నాయి. 25 తేది రాత్రి శ్రీమతి మీరా సరస్వతమ్మ అనే ఆమె ఇంట్లో దొంగలుపడ్డారట. ఆ సమయంలో ఇంట్లో ఎవరూ లేరు. గడ్డపారలతో తలుపు గొళ్ళాలు విరగగొట్టి లోపల దూరి, ప్రతి గదినీ, ప్రతి బీరువానూ వెతికారట. కొద్దిపాటి సామాను, కొన్ని చీరలు మాత్రం పోయినట్లున్నాయి.

అంతకు క్రితం అదే పరిసరాలలో మరొక ఇంటిని అదే రీతిలో దోచుకున్నారట.

పోలీసు గస్తీ తిరిగి వస్తే వుంటున్నది; దొంగతనాలు మాత్రం నిరాటంకంగా జరిగి పోతున్నాయి. చోరీలకు పాల్పడే ముఠాలను గుర్తించి, పట్టుకో గల్గితే తప్ప ఇవి నివారణ కావు.

### కొత్త డిఎస్‌పి

నెల్లూరు టౌన్‌కు కొత్త డిఎస్‌పిగా శ్రీ శశిధర రెడ్డి నియమితులైనారు. మహబూబ్ నగర్ జిల్లా నుంచి వస్తున్నారాయన; యువకుడు!. ఆ వేడి రక్తం, టౌన్‌లో శాంతిభద్రతల పరిస్థితి మెరుగుదలకు ఉపకరిస్తుందేమో చూడాలి!

ప్రస్తుత డిఎస్‌పి శ్రీ మురళికి ఇంకా నియామక ఉత్తర్వులు రాలేదు. బహుశా నెల్లూరులోనే ఇతర విభాగాలలో నియమింపబడ వచ్చునని అంచనా.

## గెలుపు కాంగ్రెస్‌దే!



రాజ్యసభ వుపాధ్యక్షురాలుగా ముచ్చటగా మూడవసారి ఎన్నికైన శ్రీమతి నజ్మా హెప్తుల్లా, ఆమెకు 128 ఓట్లు రాగా, ప్రతిపక్షాల అభ్యర్థి, ఎన్.టి. రామారావు స్వంత క్యాండిడేటు అయిన శ్రీ మతి రేణుకా చౌదరి కి 95 ఓట్లు వచ్చాయి. అంటే శ్రీమతి హెప్తుల్లా 33 ఓట్ల మెజారిటీతో విజయం పొందిందన్నమాట.

మైనారిటీలో వుండి కూడా తన అభ్యర్థిని గెల్పించుకో గల్గిన ప్రధాని పి.వి రాజనీతిజ్ఞతకు ఇదొక నిదర్శనమే.

### ఐఇఎస్ పరీక్షలో నెల్లూరు విద్యార్థి ప్రతిభ

ఇండియన్ ఇంజనీరింగ్ సర్వీసెస్ ప్రవేశ పరీక్షలో నెల్లూరుకు చెందిన శ్రీ అల్లాడి వెంకట శ్రీకుమార్ జాతీయ స్థాయిలో ఏడవ ర్యాంకు సాధించాడు. అరుదైన ప్రతిభ ఇది.

శ్రీకుమార్ విద్యార్థి జీవితమంతా ప్రతిభా సమన్వితం గానే వుంది. 1990 ఏప్రెల్‌లో బిటెక్‌లో వెంకటేశ్వర యూనివర్శిటిలో ప్రథముడుగా వచ్చి, గోల్డ్‌మెడల్ పొందాడు. ఆ పరీక్షలో ఆ విద్యార్థి సాధించిన మార్కులు విశ్వవిద్యాలయం రికార్డట. 1990 గేట్ పరీక్షలో 99.47 శాతం సాధించి మరొక రికార్డు సృష్టించాడు. బెంగుళూరు



ఉత్తీర్ణుడైనాడు. ఈ విద్యార్థి ప్రతిభ గమనించి రాష్ట్ర ప్రభుత్వం వెంకటేశ్వర విశ్వవిద్యాలయం ఎకడమిక్ కౌన్సిల్‌కు ఎంపిక చేసింది. ప్రొఫెసర్ శ్రీనివాస్ తో కలిసి ఇతడు వ్రాసిన ఒక పరిశోధనా పత్రం అంతర్జాతీయ గుర్తింపు పొంది, త్వరలో పారిస్‌లో జరుగనున్న ఒక సెమినార్‌లో స్వయంగా సమర్పించే అవకాశం లభించింది. ఐఇఎస్‌లో కూడా దక్షిణాది రాష్ట్రాలలో ప్రథముడుగా వచ్చాడు.

అసాధారణ ప్రతిభ కల్గిన ఈ విద్యార్థి - నెల్లూరు అడ్వకేట్ శ్రీ అల్లాడి రామన్, పిఎంఆర్ హైస్కూలు టీచర్ శ్రీమతి ఐరావతిల తనయుడు. సరస్వతి పుత్రుడికి తల్లిదండ్రులైన వారెంత ధన్యులో!

### నెల్లూరు బజారు

| | | |
|---|---|---|
| మొలగొలుకు | | |
| | 9672 | 3400/- |
| | 9674 | 3600/- |
| ఐ.ఆర్ 20 | 2800/- | |
| సన్నాలు | 2400/- | |
| మొలగొలుకు బియ్యం 70 కి. | | 480/- |
| బంగారు సవర గ్రా | | 3100/- |

### సారాయి పేచీ

5 పేజీ తరువాయి

కుటుంబీకుల వద్ద అత్యంత ఆధునిక రైఫిల్లతో సహా దాదాపు పది తుపాకులున్నట్లు అంచనా. నక్సలైట్ల బెదిరింపు వచ్చినప్పటి నుంచి గౌడ్ తుపాకులు సేకరించడం మొదలు పెట్టారు.

### అసమ్మతి

మొదటి పేజీ తరువాయి

శాసనార్థాలు పెడుతున్నారు; ఢిల్లీకి వెళ్లి నిందలు వేసి వస్తున్నారు; ఇంట్లో కూర్చుని ఎమ్మెల్యేలను రెచ్చగొడుతున్నారు. కాని మంత్రి పదవికి మాత్రం రాజీనామా ఇవ్వడం లేదు. నిజంగా ఆయనకు ముఖ్యమంత్రితో సరిపడకుంటే, మంత్రివర్గం నుంచి బయటకు రావాలి. మంత్రిగా సర్వభోగాలు అనుభవిస్తూ, కారెక్కి తిరుగుతూ, జీతం తింటూ, ఫైళ్లను నడిపించి పర్సంటేజీలు నంజుకుంటూ ఎమ్మెల్యేలకు మాత్రం తిరుగుబాటు తత్వాలు బోధిస్తే, ఎవరు వింటారు? ఎందుకు వింటారు? ముఖ్యమంత్రిని కలవ వద్దని నిషేధాలు విధిస్తే, ఎవరు పట్టించుకుంటారు? అందువల్లే వెంకటరెడ్డితో పాటు మరి ఇద్దరు, ముగ్గురు మంత్రులు స్వేచ్ఛగా ముఖ్యమంత్రి వ్యతిరేక ప్రసంగాలు చేస్తున్నా -ఎమ్మెల్యేలు విని ఊకొడ్తున్నారు తప్ప, వారితో కలిసి రావడం లేదు.

ఈ పరిస్థితులలో ... శాసన సభ్యుల సంఖ్య పట్టుమని పది అయినా వుంటుందా అన్నది సందేహమే. ఎన్నివేల మంది జనం హాజరైనా, పత్రికలలో ఎంతటి ప్రచారం పొందినా -ఎమ్మెల్యేల సంఖ్య పాతికైనా లేకుంటే - అది తుస్సుమన్నట్లే లెక్క.

### చెన్నారెడ్డి

మొదటి పేజీ తరువాయి

అనుచరులందరినీ పిల్చి, ముఖ్యమంత్రిపై ఎగదోలుతూ సమావేశాలు నిర్వహించారు. జనార్థన రెడ్డిని పదవి నుంచి దించడానికి గల అవకాశాలు చర్చించారు. ముఖ్యమంత్రి మార్పుకు సమ్మతించని పివి వైఖరిని అన్యాప దేశంగా ఎత్తిపొడిచారు. ముఖ్యమంత్రిత్వం పట్ల తన అంటాటాన్ని బయట పెట్టుకున్నారు.

దేశ చరిత్రలో రామ్‌లాల్ వంటి గవర్నర్లు కూడా ఈ విధంగా మాట్లాడిన సాదృశ్యం లేదు; వుండబోరు. చెన్నారెడ్డి గారు విధిలేని పరిస్థితులలో రాష్ట్రం నుంచి నిష్క్రమించిన మాట నిజమే; బలవంతంగా ముఖ్యమంత్రిత్వం నుంచి గెంటివేయబడిన మాటా నిజమే; తిరిగి అవకాశం దొరికితే అందుకోవాలనే ఆరాటం వున్న మాట నిజమే. అయితే ఆ అసహనాన్ని, దురాశను ఈ రీతిలో వెళ్లకక్కడం మాత్రం అందరి విస్మయ పరిచింది. చెన్నారెడ్డి గారు ఎందుకింత దిగజారిపోయారా అని బాధ పడవలసి వస్తున్నది.


**ఇల్లు అమ్మబడును**

నెల్లూరు టౌన్ సెంటర్, శంకరాగ్రహారం, విజయశ్రీ లాడ్జి పున్న వీధి, డోర్ నెం.16/715 లో 26అంకణాల స్థలం అందులోని 16అంకణాల కట్టుబడి గల మిద్దె ఇల్లు అమ్మబడును.

వివరాలకు వి.వి.కృష్ణశర్మ
విజయమహల్ గేటు దగ్గర
16/1231 నాగులమిట్టరోడ్డు, నెల్లూరు.

**ఇల్లు అమ్మబడును**

నెల్లూరు దర్గామిట్ట డి.కె. ఎజెన్సీస్‌కు దక్షిణం డోర్ నెం. 24/1637 గల సుమారు 50 అంకణముల స్థలంలో సుమారు 30 అంకణముల కట్టుబడి గల మిద్దె ఇల్లు అమ్మబడును. వివరములకు

ఫోన్: 27166

**SRI SAI SRAVAN COACHING CENTRE**

For Advocates, Sales Rep.
Learn Fluency English &
XAMPA Consultency U.S.A.
Sponsor Ship
Factories & Industries
Please Contact:
K V R Prasad B.Com., B.L.,
Advocate, NELLORE
Phone: 25099

**వరి విత్తనములు**

1009 మూడు పిడికిళ్ళు, 5656 మసూరి రకం 28600, 9672-96, 9674 నెల్లూరు మొలగొలుకులు పై విత్తనములు మా వద్ద యున్నవి. కావలసిన వారు
పి.టి.రామి రెడ్డి కనుపర్తిపాడు నెల్లూరు
-524 004.
31 నెంబరు బస్సు సౌకర్యము కలదు.

**బలాదిలేహ్యము**

నరముల బలహీనత, గుండె దడ, ఆయాసము, బ్లడ్ ప్రెషరు మొదలగు వానిపై పని చేయును. తీర్ఘశక్తి, రక్తవృద్ధి, ధాతు పుష్టి బలము ఉత్సాహములకు
200 గ్రాం. సీసా రూ. 40/-
ప్రశస్తమైన ఆయుర్వేద ఔషధములు లభించును.

జనార్థన ఆయుర్వేద ఫార్మశీ
4/607, ఉస్మాన్‌సాహెబ్ పేట,
నెల్లూరు - 524 002

## మిరప రైతుకు శుభవార్త

మా వద్ద గత పలు కాలాలలో ముడత తెగులు, వైరస్ తెగుళ్లను తట్టుకొనగలిగిన పేట్ సిఎ [illegible] విత్తనం దొరుకుతుంది. దిగుబడిగానూ, నాణ్యంగానూ పెరుగుతుంది.

సంప్రదించండి.
జి. రామదాసు,
2-12-34, శ్రీరామ దియేటరు వీధి
కావలి.

## ఉత్తరక్రియలు



మా తండ్రిగారైన
తోట
అనంతరామయ్యగారు
రిటైర్డు టీచర్, కుల్లూరు
తే.30-6-92ది
మంగళవారం స్వర్గస్థులైరి.
తే.16-7-92ది
గురువారం "పెద్దకర్మ"
నెల్లూరులో మా
స్వగృహమునందు
17/705, ఆచారి వీధిలో
జరుగును.
బంధుమిత్రులు
తెలియగోరుతాము.
ఇట్లు
కుమారులు, కుమార్తె

## నోటీసు

మా క్లయింట్ శ్రీ తెలికేపల్లి వెంకటురాలయ్య S/o సుబ్రమణ్యం గారు తే.17-6-1985దిన రిజిష్టర్డ్ విక్రయ పత్రం No.903 of 1985 ద్వారా, గూడూరు గ్రామనము దాయం భూముల విచారణ సంస్థ తరపున అప్పటి సెక్రటరి గారైన శ్రీ కామిరెడ్డి రామ రాఘవ రెడ్డి S/o. వెంకారెడ్డి, అడ్వకేట్ ద్వారా నెల్లూరు జిల్లా, పడమర గూడూరు గ్రామమునకు చెందిన మెట్టభూమి పట్టానెం.352, సర్వేనెం. 2027/2లో య. 0.07272 బ్బు (0.030H) లేక 45అంకణములు అనగా 360చదరపు గజములు స్థలం కొనుగోలు చేసి వున్నారు. సదరు విక్రయమునకు సంబంధించిన Original Documents పోయినవి. అవి ఎవరికైనా దొరికిన యెడల మాకు అందచేయవలయును. మరియు ఆ పత్రముల ద్వారా ఎవరైనా ఎలాంటి విక్రయములు తదితర లావాదేవీలు చేసిన అవి మా క్లయింట్ శ్రీ తెలికేపల్లి వెంకటురాలయ్య గారిని బద్ధకించవని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

పేరేపి వేణుగోపాల్,
అడ్వకేటు.

# పెట్లూరు నిమ్మ కేంద్రం దశతిరిగినట్లే వుంది!

జిల్లా రైతాంగానికి వర ప్రసాదంగా, ముఖ్యమంత్రి శ్రీ ఎన్.జనార్ధనరెడ్డి జిల్లాకు చేసిన మహోపకారంగా లభించిన పెట్లూరు నిమ్మ పరిశోధన స్థానం బాలారిష్టాలు దాటి, శరవేగంతో రూపుదిద్దుకుంటున్నది. 1991లో శంకుస్థాపన చేసినప్పటి నుంచి [illegible]న్నటి వరకు ఈ సంస్థ పురిటి నెప్పులు పడుతూనే వుండింది. సరైన అధికారుల నియామకం జరగక పోవడం వల్ల, సరైన పర్యవేక్షణ లేకపోవడం వల్ల కుంటినడకలు నడుస్తుండింది. ముఖ్యమంత్రి ప్రత్యేక శ్రద్ధతో స్వయంగా జోక్యం చేసుకొని పరిస్థితులు చక్కదిద్దారు. ఇప్పుడు 98ఎకరాల సువిశాల విస్తీర్ణాన్ని రెండు బుల్‌డోజర్లు పెట్టి చదును చేస్తున్నారు. 250 అడుగుల [illegible] రెండు డీప్ బోర్లు వేశారు. ఒక సబ్‌మెర్సిబుల్ పంపుతో నీటిని సరఫరా చేస్తున్నారు. ప్రత్యేకంగా ట్రాన్స్‌ఫారం బిగించి కరంట్ సరఫరా చేస్తున్నారు. [illegible] మట్టా కంచె వేస్తున్నారు. 20లక్షల ఖర్చుతో ప్రయోగశాల నిర్మాణం జరుగుతున్నది. ఇంకొక ప్రక్క బెంగుళూరులోని భారతీయ ఉద్యాన వన పరిశోధనా సంస్థ, నాగపూరులోని సిట్రసు పరిశోధనా సంస్థలు తమ శాస్త్ర పరిశోధనా కృషిని వెంకటగిరి కేంద్రానికి అందజేస్తున్నాయి. పంపరపనస, మారెడు, వెలగ, రంగపూరు నిమ్మ ఇతర నిమ్మజాతుల మొక్కలను తెప్పించి పెంచుతున్నారు. వీటితో పెట్లూరులో ఒక నిమ్మజన్యు బ్యాంకును నెలకొల్పుతారు. దేశంలో ఈతరహా జన్యు కేంద్రం నెలకొల్పడం ఇదే ప్రథమం.

> ఏనాడో ఒకనాడు జాతీయ స్థాయిలో గుర్తింపు పొందే అదృష్టం పట్టేట్లుంది!

కొత్త రకాల నిమ్మ చెట్లను కనుగొనే కృషి మొదలైంది. గుత్తులుగా కాసే నిమ్మ చెట్లను గుర్తించి, వాటి విత్తనాలను సేకరించి ఇక్కడ పరీక్షిస్తున్నారు. బెంగుళూరులోని జాతీయ ఉద్యాన వన పరిశోధనాసంస్థ సహకారంతో, వీటిని గామా కిరణాలతో శుద్ధిచేసి, ప్రయోగాలు జరుపుతున్నారు. ఈ ప్రయోగాలు ఫలిస్తే- అధిక దిగుబడి నిచ్చే నిమ్మరకం, విత్తనాలు లేనిరకం, ముళ్ళులేని నిమ్మచెట్టు రకం కనుగొనబడుతాయి.

నిమ్మ తోటల పోషక పదార్థాల ఆవశ్యకతపై కూడా పరిశోధనలు జరుగుతున్నాయి. వివిధ తోటలు సందర్శించి, వైవిధ్యం కల్గిన ఆకులు సేకరించి, పోషక పదార్థాల స్థితిని నిర్ణయిస్తున్నారు.

నిమ్మ నర్సరీ ప్రారంభమైంది. ఏంచున్నర లక్షల మొక్కలు పెంపకం దశలో వున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లోని మరే పరిశోధనా కేంద్రంలో, వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ఇంత విస్తృత స్థాయిలో నర్సరీ పెంపకం జరగడం లేదు. తిరుపతి నుండి ఒక పవర్ టిల్లరు, నెల్లూరునుంచి దానికి ట్రైలరు తెప్పి, రెండు కిలోమీటర్ల దూరం నుంచి నీళ్లుమోసి, ఈ నారు పెంచారు. నారు మడుల మధ్యన శాస్త్రవేత్తలకు అల్లవేసి, కూర్చోబెట్టడం వల్ల మొక్కలకు సరైన సంరక్షణ లభించింది. రైతులకు ఈ నారును సరఫరా చేస్తారు. అతి త్వరలో ఇక్కడ నిమ్మరైతులకు తోటల పెంపకంలో శిక్షణ ఇచ్చేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. దానికి విశ్వవిద్యాలయం అనుమతి లభించింది. బ్యాచ్‌బ్యాచ్‌గా రైతులను ఎంపికచేసి, తోటల పెంపకంలోని ఆధునిక పద్ధతులు నేర్పుతారు. రైతులతో పాటు, వారి భార్యలకూ తోటల పెంపకంలోని మెళుకువలు నేర్పుతారు. రైతు గ్రామంలో లేని సమయంలో కూడా తోటల సంరక్షణకు లోపం రాకుండా చూడడం కోసం ఈ పద్ధతిని ప్రవేశపెడుతున్నారు.

ఈ పనులన్నింటికీ నిధుల కొరత సహజం. విశ్వవిద్యాలయం కేవలం 20లక్షలు మంజూరు చేసింది. అనుకున్న ప్రకారం పని జరిగితే రెండు మూడు నెలలకు చాలదీ బడ్జెట్. అందువల్ల జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ నుంచి 9లక్షలు సేకరించే ప్రయత్నం జరుగుతున్నది. సతీష్ చంద్రగారు దయ పెడితే నిధుల కొరత కొంతకు కొంత తీరుతుంది.

ముఖ్యమంత్రి ఈ కేంద్రం అభివృద్ధి పట్ల వాపానక్తి చూపుతున్నారు. ఆయన అనుచరులైన కొందరు స్థానికులు ఈ కేంద్రం భూములను ఆక్రమించుకొంటే, ఆయనే జోక్యం చేసుకొని వారిని మందలించి, ఖాళీ చేయించారట.

మొత్తం మీద నిమ్మ పరిశోధన కేంద్రానికి దశ తిరిగింది. ఈ పద్ధతిలోనే, ఈ స్పీడు తోనే, పనులు జరిగితే, రెండు మూడేళ్లకు వెంకటగిరి కేంద్రం జాతీయ ప్రాధాన్యత సాధించడం ఖాయం.

## వార్ధక్యము

-పొన్నవోలు వేణుగోపాలరెడ్డి

మానవుని ఆయుర్దాయం
నూరేండ్లని చెప్పుకొన్నా
మానసిక వత్తిళ్ళలో
కుదించును ఆయుర్దాయం
హరించును అమూల్య జీవితం
హారతికర్పూరములా_
యాభైఏండ్లు దాటేక
సడలుతుంది-యవ్వనం
ఉరుముతుంది-వృద్ధాప్యం
పులుముతుంది -తలపై
ముగ్గుబుట్టలా , వద్దన్నా
ఇదే తొలి సిగ్నల్ అంటుంది
అదే హెచ్చరిక అవుతుంది
వార్ధక్యానికి-
సడలిన జ్ఞానేంద్రియ పటుత్వం
కదలిన దంతాలు
ముడతలు తేలిన శరీరం
అని వార్ధక్యంగా వచ్చే మార్పులు
ఆపినా ఆగవంటుంది
పక్కున , నవ్వి-ప్రకృతి

ఈ అవస్థలు సహజం
మానవునికొంటుంది
పోయింది రాదు యవ్వనం
వచ్చింది పోదు ముసలితనం
పుష్పించిన పువ్వువాడక తప్పదు
వాడిన పువ్వు నేల రాలక తప్పదు
కొందరు వయస్సులో కుర్రవాళ్ళు
ఆలోచనల్లో ముసలివాళ్ళు
కొందరు వయస్సులో
ముసలివాళ్లు
ఆచరణలో కుర్రవాళ్ళు-
వార్ధక్యానికి వగపక
పొగత్తకు పొంగక
దూషణకు దుగ్ధపడక
ఆవేశాలనను అదుపుకొంటే
ఆందోళను ఆపుకొంటే
వార్ధక్యానికి ఒంటరితనం
తగదని తెలుసుకొంటే
కలదు -సుఖం-శాంతి-సౌఖ్యం
వార్ధక్యం -వలదు -దుఃఖం
ఇది వారసత్వం - ఇది నగ్నసత్యం

## జనవాణి

3 పేజి తరువాయి

మంచిపని చేయ సంకల్పించడం అభినందనీయం. అయితే వీధి పేరతో [illegible]స్థలు వేయడం బాగానే ఉందికానీ, ఆ [illegible]స్థలపై ఆవీధిలో ఏ నంబరు నుండి ఏ నంబరు వరకు గల ఇళ్ళు ఉన్నాయో కూడా వ్రాస్తే మరింత బాగుంటుంది. దానివల్ల కొత్త వ్యక్తులకు ఇళ్ళు కనుక్కోవడం సులభం అవుతుంది. మునిసిపల్ అధికారులు మద్రాసులో వలె వీధి బోర్డులపై ఆ వివరాలు వ్రాయించాలని మనవి.

-కొప్పర్తి జనార్ధన్
బుచ్చిరెడ్డిపాళెం.

### జిల్లా స్వరూపాన్ని మార్చిన ముఖ్యమంత్రి

నెల్లూరు జిల్లాలో కృష్ణపట్నంలో వెయ్యి మెగావాట్ల విద్యుత్ కేంద్రం, నెల్లూరులో మెడికల్ కాలేజి, [illegible] కాలేజి, డెంటల్ కాలేజి, ఫార్మసీ కాలేజీల స్థాపనకు ముఖ్యమంత్రి చేస్తున్న ప్రయత్నాలు నెల్లూరు జిల్లా రూపు రేఖల్ని మార్చే విధంగా ఉంటున్నాయి. ఇంత వరకు ఏ ముఖ్యమంత్రి కూడా ఈ విధంగా చొరవ తీసికొని, నెల్లూరు జిల్లా అభివృద్ధికి కంకణం కట్టుకోలేదు.

ఇటీవల జమీన్ రైతులో వ్రాశారు-కృష్ణపట్నం విద్యుత్ కేంద్రం, మెడికల్ కాలేజీ తప్ప మిగతా అన్ని అభివృద్ధి కార్యక్రమాల్ని ముఖ్యమంత్రి చేశారని ఇంతకంటే ప్రగతి [illegible] కావాలి? ఒకటిన్నర సంవత్సరంలో ఇంతకన్నా ఏ ముఖ్యమంత్రి అభివృద్ధి చేయలేదు. ఆయనకు నా అభినందనలు.

జె. పోలిరెడ్డి,
నెల్లూరు.

## శివారెడ్డి పద్యాలు

### వేగూరు గిరిజన కాలని

గిరిజన కాలని కోసము
పదవాల ధర్మమిచ్చెపది వేలుసుధా
కరరెడ్డి చుట్టు ప్రక్కల
పరిసర గ్రామాలకిదొక పర్వదినము!

అడుగుముందుకేస్తె ఐశ్వర్యమున్నోళ్ళు
కలిగి నోరు తాము కన్నుదెరిస్తె
పోర్టి ఆరక్షణంలో పట్టు దారిద్ర్యము
పేదరికము వేరే లేదు మందు

### భార్య

తల్లిలేక పోతె తంటాలు పడవచ్చు
తండ్రిలేకపోతె తరుగు లేదు
భార్యలేకపోత బ్రతికేది కష్టమ్ము
ఇంతకంటె నరకమేది వుందు!

### రాజీనామ

ఎన్నికల్లోరేపు ఎవరోడిపోతారు
యెవరు నెగ్గుతారు? కవిని నేను
రాజకీయములకు రాజీనామా గోకి
ఎంతో కాలమైంది ఎందుకింక!

## పంచాంగము

### దక్షిణాయనం

తే 14 మంగళ వ్యాసపూర్ణిమ
తే 16 గురు దక్షిణాయన పుణ్యకాలము
శుక్రమౌఢ్యమి కర్కాటక సంక్రమణము

### జూలై తిధులు

ఆషాఢ శుద్ధ
తే 11 శని ద్వాదశి రా.గ. 8.40 వ
తే 12 ఆది త్రయోదశి రా.గ.8.58
తే 13 సోమ చతుర్దశి రా.గ. 9.50 వ
తే 14 మంగళ పూర్ణిమ రా.గ.11.10 వ

ఆషాఢ బహుళ
తే 15 బుధ పాడ్యమి రా.గ. 12.40 వ
తే 16 గురు విదియ రా.గ. 2.45 వ
తే 17 శుక్ర తదియ రా.గ. 4.50 వ

-స్వయంపాకుల శ్రీనివాసులు
ఎం.ఏ


### జమీన్‌రైతు

| | |
|---|---|
| సంవత్సర చందా | రూ. 100.00 |
| ఆరు నెలలకు | రూ. 50.00 |
| విడి ప్రతి | రూ. 2.00 |



మీరాలో ఐశ్వర్య

# 'నేను చావలేదు'

ఈ మారు దాసరి నారాయణ రావు తమాషాగా వార్తల్లో కొచ్చారు. కాస్త పేరున్న వాడెవరైనా మరణిస్తే చాలు అతని అకాల మృత్యువుకు ప్రగాఢ సంతాపాన్ని వెంటనే తెలిపే దాసరి తన

## దాసరి బాధ

గురించి వివరణ ఇవ్వవలసిన అవస్థ ఎందుకొచ్చిందో చాలా మందికి ఓ పట్టాన అర్థమై చావలేదు. ఆయన దర్శకత్వం వహించిన "అహంకారి", నటించిన "పర్వతాలు–పానకాలు" చిత్రాలు దెబ్బతిన్నాక పత్రికలలో ఆయన ఫోటోలు వార్తలు రావడం కాస్త తగ్గాయి. మళ్ళీ పుంజుకోవాలనేమో ఇటీవల ఆయన "నేను క్షేమంగా ఉన్నాను. ఆంధ్రప్రదేశ్ మంత్రులు, అభిమానులు నేను కారు ప్రమాదానికి గురైనట్లు తెలిసి, నా యోగ క్షేమాలు తెలుసుకోగోరారు. వారందరికీ నా కృతజ్ఞతలు. అసలు నేనీమధ్య కారులో ప్రయాణమే చేయలేదు. కనుక, ఎవరూ ఆందోళన చెందవలసిన అవసరం లేదు. పై ఉచిత ప్రకటనలు కొన్ని దినపత్రికలలో కనిపించే సరికి చాలా మంది తికమకచెందారు. దాసరి కీర్తి కండూతికి విసుగెత్తిన ఏ మహానుభావుడో అట్లా పుకారు పుట్టించి ఉంటాడేమో – అనుకున్నారు చాలా మంది.

అవార్డులకు ఏమి దుర్గతి?

# బీడీల పబ్లిసిటీకి అవార్డుల పంపిణీయా?

ఒక బీడీ కంపెనీకి పబ్లిసిటీ ఎక్కువ చేయాలన్న ఉద్దేశ్యం కల్గింది. అందుకు హైదరాబాద్‌లో ఒక సాంస్కృతిక సమితిని ఆశ్రయించి, వాళ్ళు 'అవార్డుల బహూకరణ' వంటి కార్యక్రమం ఏదైనా చేబడితే, తాను స్పాన్సర్ చేస్తానంది. ఆ సాంస్కృతిక సమితి మద్రాసులో పాట్లపాడిస్తే అక్షరం ముక్క తెలియకపోయిన సినిమా వారపత్రిక రిపోర్టర్‌గా తిరుగుతున్న ఒక ఆసామిని ఆశ్రయించింది. అవార్డుల కార్యక్రమానికి ఎవరైనా కొందరు తారలు వచ్చేలా చూస్తే, అతనికి ఉత్తమ ఫిలిమ్ రిపోర్టర్ అవార్డ్ ఇస్తామని ఆశ జూపారు. వెంటనే రిపోర్టర్ రంగంలోకి దూకాడు. ఆ పంక్షన్ రోజు ఏఏ ఛోటా బడా తారలు ఖాళీగా ఉంటారో లిస్టు తయారు చేస్తున్నాడు. అవార్డు కార్యక్రమాలు ఏ స్థాయికి దిగజారాయో చూడండి! రాను రాను ఇలా వ్యాపార ధోరణిలో సాగుతుంటే సినీ పరిశ్రమలో గాని, అటు ప్రేక్షకులలో గాని అవార్డులకు విలువ ఏముంటుంది?

### మళ్ళీ తెర మీద – రాధ

రాధ ఆడపిల్లను ప్రసవించింది. రెండు నెలలు విశ్రాంతి తీసుకున్నాక తమ స్వంత సంస్థ ఎ.ఆర్.ఎస్ ప్రొడక్షన్స్ నిర్మించే చిత్రంలో ఈమెతో పాటు ఈమె అక్క అంబిక నటిస్తుందట. కథను అంబిక సమకూర్చింది. వీళ్ళ ఆఖరి తమ్ముడు ఛాయాగ్రాహకుడు.

### సులక్షణ మళ్ళీ పెళ్ళి

"ఓ సీత కథ, శుభోదయం" వగైరా చిత్రాలలో నటించిన తెలుగు వనిత సులక్షణ గతంలో సంగీత దర్శకుడు ఎం.ఎస్. విశ్వనాథం కొడుకు గోపిని వివాహమాడి, ఆ తర్వాత విడాకులు పొందింది. ఈమెకు నాలుగేళ్ళ విష్ణు అనే కొడుకున్నాడు. ఈమె ఆగస్ట్‌లో హైదరాబాద్‌లో నర్సింగ్‌హోమ్ నిర్వహిస్తున్న డాక్టర్ ఆనంద్, ఎం.డి.ని వివాహ మాడబోతూంది. ఆనంద్‌కి ఇదివరకే వివాహమైంది. "సినిమా తార అయినా నేనూ ఆడదాన్నే. అందుకే వివాహం చేసుకున్నాను. అది మున్నాళ్ళ ముచ్చటైంది. అది నా దురదృష్టం. ఆ పెళ్ళైక పిడకల. ఈ లోకంలో ఒక స్త్రీ ఒంటరిగా జీవించడానికి ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కోవాలి. నాకు ఒక మగదిక్కు అవసరం. అందుకే మళ్ళీ పెళ్ళి చేసుకోవడానికి నిశ్చయించాను. పెళ్ళయ్యాక హైదరాబాద్‌లోనే ఉంటాను. ఇక సినిమాలలో నటించే ప్రసక్తే లేదు" అని పాత్రికేయులకు తెలియజేసిందామె.

కొరవ 11 పేజీలో

# దివ్యభారతి తలబిరుసు

ఎ.వి.ఎం. స్టూడియోలో ఏదో హిందీ చిత్రంలో పాల్గొనడానికి దివ్యభారతి వచ్చిందని తెలిసి, ఒక నిర్మాత ఆమెను తన చిత్రంలో బుక్ చేసుకునే ఉద్దేశ్యంతో ఆమెను కలిశారు. "రేపు కలుసుకోండి వీలవుతుందో లేదో చెప్తా" అన్న దివ్యభారతి అంతటితో ఆగిపోతే బాగుండేది. పక్కనున్న తన స్నేహితురాలితో "చూశావా? ఒకప్పుడు నా కళ్ళు బాగా లేవన్నారు; ముక్కు వంకరన్నారు ;నోరు లక్కపిడతలా ఉందన్నారు; నేను పీలగా ఉన్నానన్నారు. ఎన్ని అవలక్షణాలు చెప్పారో తెలుసా? ఇప్పుడు నేను తారాపథాన్ని అందుకోగానే నిర్మాతలు నా చుట్టూ ఎలా ఈగల్లా ముసురుతున్నారో చూడు!" అంది హేళనగా నవ్వుతూ. ఆ నిర్మాతకు హిందీ వచ్చు. అందుకే మర్నాడు ఆమెనుకలుసుకోలేదు. మరో తారను బుక్ చేసుకున్నారు.

### హీరో భార్య చురక

ఎంచేతో ఏమో ఆ తారకు ఇటీవల సినిమా ఛాన్సులు తగ్గాయి. ఎందరో కొత్త తారలు ప్రవేశిస్తున్నారు. అంచేత, మళ్ళీ మార్కెట్ పట్టాలనుకుంది. నిర్మాతలను కలుసుకోవడం కన్నా ఒకరిద్దరు హీరోలను ఆశ్రయించడం మంచిదనుకుందేమో, తాను ఎప్పుడో నటించిన ఓ హీరో ఇంట్లో ఓ సాయంత్రం హఠాత్తుగా ఊడిపడింది. ఆ హీరో తోను, ఆయన శ్రీమతితోను చాలా సేపు కబుర్లాడింది. తీరా అక్కడ్నుంచి సెలవు తీసుకునే ముందు తనను ఫలానా నిర్మాత చిత్రంలో రెకమండ్ చేయమని కోరింది. ఇది నచ్చలేదు హీరో శ్రీమతికి; ఆమె ఉండబట్టలేక "మీరు మా ఇంటికి ఎప్పుడైనా రావొచ్చు. మాకు సంతోషమే. కాని, మా వారి మూలంగా సినిమా ఛాన్సులు పొందే ఉద్దేశ్యంతో మాత్రం వస్తే బాగుండదు. ఇంటిల్లపాదితో కులాసాగా గడుపుతూ విశ్రాంతి తీసుకుంటున్న మా వారికి వృత్తిపరమైన విషయాలతో విసుగు కల్గించడం నా కిష్టం ఉండదు" అని మందలించిందంట.

కడుపునిండా నవ్వుకోవాలనుకుంటే చూడండి!

# మొగుడు పెళ్లాల దొంగాట

చిత్రసమీక్ష

గ్రిద్దలూరు గోపాలరావు

హీరో విజయ్ (నరేష్) వున్నట్లుండి మూర్ఛపోతారు. అది చూచిన అతని మిత్రుడు సుధాకర్‌కు (శుభలేఖ సుధాకర్) ముచ్చెమటలు పట్టాయి. కాస్తతేరుకుని విజయ్ ముఖాన నీళ్లు చల్లి మామూలు స్థితికి తెస్తారు.

విజయ్‌కి అతని పెళ్లివిషయంలో ఒక అభిప్రాయముంది. చూడగానే మూర్ఛ వచ్చేంత అందమైన అమ్మాయిని గాని,ఏదో ఒక రంగంలో అగ్రశ్రేణి లో వున్న అమ్మాయిని గాని పెళ్లి చేసుకోవాలనుకుంటారు. ఆ ప్రయత్నంలో రాధ (దివ్యవాణి) అనే పరుగుల రాణి తటస్థపడుతుంది. ఆమె ప్రతిభను చూచిన విజయ్ దిమ్మ తిరిగి మూర్ఛపోతారు. ఆమెనే పెళ్ళి చేసుకోవాలనుకుంటారు. విజయ్, సుధాకర్‌లు కలిసి ఆమె కోసం గాలిస్తారు. ఎక్కడా ఆమె జాడ కనిపించదు. తీరాచూస్తే ఆమె సుధాకర్‌తో కలిసి అతడి ఆఫీసులోనే పనిచేసే రాధ అని తెలుతుంది. అది తెలియగానే సుధాకర్ నీరుగారిపోతారు. విజయ్, రాధను పెళ్ళి చేసుకోవటం కష్టమని వాపోతారు. ఎందుచేతనంటే పెళ్ళి విషయంలో ఆమె కున్న మూడు అసహజమైన అభిప్రాయాలే కారణం. ఆమెకు కాబోయే భర్త చదువుకొని వుండకూడదు, ఉద్యోగస్తుడు కాకూడదు, తల్లిదండ్రులు వుండకూడదు.

ఇది తెలుసుకున్న విజయ్ ఎలాగైనా రాధను పెళ్ళి చేసుకోవాలన్న నిశ్చయంతో తన రూపం మార్చేస్తాడు. చదువుకోని పల్లెటూరి కిట్టయ్యగా మంచి వాడుగా రాధ దృష్టిలో పడతారు. రాధ కోరిక మీద రహస్యంగా గుళ్లో పెళ్ళి చేసుకుంటాడు. భార్యతో దోబూచులాట ప్రారంభిస్తాడు.

పెళ్ళయ్యాక ఇల్లు మార్చవలసి రావటంతో రాధ కొత్తకాపురంగ ఇంట్లోకి మారుతుంది. పై పోర్షనులో చేరుతుంది. ఆ ఇల్లు విజయ్ తల్లిదండ్రులది (వై.విజయ, కోటశ్రీనివాసరావు) మారువేషంలో వున్న విజయ్‌కు ఇది కంటకంగా తయారవుతుంది. ఆ ఇంట్లో భార్య దగ్గర కిట్టయ్యగాను, తల్లిదండ్రుల దగ్గర విజయ్‌గాను రెండు పాత్రల్లో నటిస్తాడు. ఇలా ఈ దొంగాట సాగిసాగి చివరకు అసలు విషయం బైట పడుతుంది. చివరన సుఖాంత మవుతుంది.

విజయ్ ఆడిన దోబూచులాటలోని సన్నివేశాలన్నీ కడుపుబ్బా నవ్విస్తాయి. విజయ్, రాధలకు తోడుగా హాస్యం కోసం దర్శకుడు రెలంగి

కొరవ 11 పేజీలో




## పినాకినీ తీరం

(2 పేజీ కొరవ)

అప్పటి వారు ఎన్నిక సమయంలో తప్ప ఫోళ్లకు పోయేవారు కారు; పోయినా ప్రజల మధ్యకు పోయేవారు కారు; నేరుగా నియోజకవర్గంతో సంబంధాలు పెట్టుకునే వారు కారు; ప్రజా సమస్యల కోసం కష్టపడి పనిచేసే వారు కాదు. అప్పుడు మధ్య తరగతి వారు గాని, మహారాజా గాని నిత్య సంబంధం కలిగి వుండక తప్పడం లేదు. అంతకు ముందుకు, ఇప్పటికి అదీ తేడా; ప్రజాస్వామ్యం సాధించిన అభివృద్ధి అది!

1978 నుండి మన జిల్లాలో మంచి శాసనసభ్యులు ఎన్నికవుతున్నారు. మంచి అంటే వ్యక్తిగతంగా అని కాదు; నియోజక వర్గంలో తిరిగి ప్రజాసమస్యల కోసం పోటాపోటీగా పనిచేసేవారు వస్తున్నారు. ఆ విధంగా నియోజక వర్గంలోని గ్రామాలతో, వారి సమస్యలతో తాదాత్మ్య మంది పనిజేస్తున్న శాసన సభ్యుడు శ్రీ సి.వి. శేషారెడ్డి మొదటిగా పేర్కొనదగిన వాడు. 1978లో ఎన్నికైన ఆ పదేళ్లలో, 1989 ఎన్నికానంతర మూడు సంవత్సరాలలో అతను ఒక్కో గ్రామానికి ఎన్నిసార్లు పోయివుంటాడో, గ్రామాల్లోని ఒక్కొక్కరిని ఎన్నిసార్లు పలకరించి వుంటాడో, ప్రజల పనుల కోసం ఒక్కో ఆఫీసరు, ఆఫీసుల చుట్టూ ఎన్నిసార్లు తిరిగివుంటాడో – వినాయకుణ్ణి మూషిక రాజా మోసినట్లు దాదాపు గత పది పన్నెండేళ్లుగా ఆయన్ను ఒపిగ్గా విశ్వాసపాత్రంగా మోస్తున్న ఆ స్కూటర్నుగాని, ఇప్పుడు విప్‌గా లభించిన కారును గాని అడిగితే చెప్తాయి. వ్యక్తిగా ఆయన స్వభావంతో, వ్యవహార సరళితో, ఇతర విషయాలతో మనం ఏకీభవించవచ్చు; ఏకీభవించలేక పోవచ్చు; శాసన సభ్యుడుగా మాత్రం అతనిని మెచ్చుకొని తీరాలి.

నియోజక వర్గంతో ఆ ప్రజలతో, ఆ సమస్యలతో అనుబంధం, సన్నిహిత సంబంధం వున్న శేషారెడ్డి ఇప్పుడెందు వల్లనో ఒక అనుకరణ మార్గంలో పడిపోయాడు. విప్ అయ్యేసరికి అధికార రీత్యా మాట సాగుతుందనుకున్నాడో ఏమో, నియోజక వర్గంలో ఒక్కో కేంద్రాన్ని ఎన్నుకొని విజ్ఞప్తుల స్వీకారదినం అంటూ ఒక కొత్త పద్ధతి ప్రవేశ పెట్టుకున్నాడు. స్టేట్ మంత్రి హోదా కాబట్టి, ముఖ్యమంత్రి తర్వాత ముఖ్యమంత్రి అంతటి ముఖ్యుడనే పేరు వచ్చింది కాబట్టి అన్ని శాఖలకు చెందిన అధికార గణ మంతా ఆ కార్యక్రమాలలో పాల్గొంటున్నది. శేషారెడ్డి గారు ప్రజల నుండి విజ్ఞప్తులందు కోవడం, అక్కడికక్కడే ఆదేశాలతో ఆయా అధికార్ల చేతికివ్వడం జరుగుతున్నదట. ఈ విధంగా ఒక్కో చోట ఎన్ని విజ్ఞప్తి పత్రాలు వస్తున్నాయో శ్రీనివాసులు రెడ్డి గారి వలె ప్రకటించుకోవడం లేదు కాని వందలు వేలు సంఖ్యలోనే వుండవచ్చు. ఇప్పటికి ఈ విధంగా ఎన్ని విజ్ఞప్తుల దినోత్సవాలు జరిపారో తెలియదు.

దీని వల్ల పూర్వం కంటే ప్రజలకు ఎక్కువగా సహాయపడ గలనని, సేవజేయగలనని, పనులు సాధించ గలనని శేషారెడ్డి నిశ్చితబుద్ధితో నమ్ముతున్నారా? దీనివల్ల ఇప్పటికి ఏ కొద్దిగానైనా సత్ఫలితం కలిగిందా? తనకు అంతకు ముందు కంటె ప్రజలు సన్నిహితులైనారా? ఈ పద్ధతికి ప్రజలు సమ్మోహితు లవుతున్నారా? సంతృప్తి చెందు తున్నారా? అటువంటి అభిప్రాయం ఏదైనా వుంటే అది పొరపాటనని నా అభిప్రాయం. అశలు పెంచి, ఆశాభంగం కల్గించే దానికంటే, అవకాశమున్నంత వరకు ప్రజావసరాలను తీర్చగల్గడం వుత్తమం. అడిగేవారికి చేసేవారు లోకువ అన్నట్లు అడిగేవన్ని చేయడం ఎవరికైనా సాధ్యమా? తొంభైతొమ్మిది చేసి ఒకటి చేయలేకపోతే కలిగే ఫలితం ఏమిటి? ఆఖరున తిరిగి చూచుకుంటె మిగలబోయేది, పెరగబోయేది అసంతృప్తి, వ్యతిరేకత, ఇంక ప్రహసనం అనే అపవాదు.

శేషారెడ్డి ఈ టరమ్ లో కాబోలు మరొక అనుకరణ సూత్రాన్ని పాటిస్తున్నారు. శాసనసభ్యుడుగా ఒక్కరోజు కూడా గైర్‌హాజర్ కాకుండా వుండడమే అది. ఈ నియమానుసరణ అనుకరణ అయినా హర్షణీయం, అభినందనీయం. కాని శేషయ్యా, అనుకరణ వద్దు; నీదైన సొంత మార్గమే అనుసరించు, బాగుంటుంది!

## వేమన

4 పేజీ కొరవ

దేవుని ఉనికి పరలోకమన్న వాదాన్ని మొదటి చరణంలోనే ఖండిస్తున్నారు కవి. ఈ దేహముం దుంటూనే దేవితోడ వాహనముల నెక్కి వడిదోలు చున్నాడట. ఇక్కడ వాహనములంటె ఏమిటి? బ్రౌన్ ఇచ్చిన అనువాదం "Sences" అని; అంటె బుద్ధులు అన్నమాట. మానవుని మెదడులో పుట్టే బుద్ధులు ప్రక్క దారి తొక్కకుండా ఏదారిన పయనింప జేస్తే బాగుంటుందో ఆదారిన ఆ బుద్ధులను నడుపుతున్నాడని తాత్పర్యం. ఇక్కడ దేవి అంటె ఎవరు? "ఆత్మ"దేవుడెవరు? సర్వశక్తులూ కలిగి సర్వమూ తానై యుండు తానే (జీవుడే) దేవుడు. ఇది అతివాద దృక్పథంగా కనపడవచ్చు. ఈ అభిప్రాయాన్నే వ్యక్తం చేస్తూ, అద్వైతాన్ని సూచించే వేమన పద్యాలు చాలా ఉన్నాయ్.

"బ్రహ్మమనగ వేరె పరదేశమున లేదు,
బ్రహ్మమనగ తానెబట్టబయలు,
తన్ను తానెరుగంగ తానెపో
బ్రహ్మంబు...వి"

ఇది వరకు చెప్పినట్లుగా దేవుడి ఉనికి పరలోకముకాదని, బ్రహ్మమనగా జీవియనే విషయం అందరికీ తెలిసిందేనని వేమన సిద్ధాంతం. మానవుడు ఈలోకం లో పుట్టినందుకు తన కర్తవ్యం ఏమిటో తెలుసుకొని, దానిని ఆచరించి జన్మధన్యం చేసుకున్నప్పుడు అంతకంటె దైవత్వం లేదంటాడు వేమన.

ఇహపోతే ఆత్మబుద్ధి, జీవబుద్ధి, మోహబుద్ధి, – వీటిని గురించి చెబుతూ

"ఆత్మబుద్ధి వలన నఖిలంబుతానయ్యె
జీవబుద్ధివలన జీవుడయ్యె
మోహబుద్ధిలయము మిందరగనుగొను,

జీవుని లక్ష్యం బ్రతుకుతెరువు చూచుకోవడం. ఆత్మబుద్ధిగల జీవి అంతటా ఉంటాడు. అంటె అందరి దృష్టినీ ఆకర్షించి ఆదర్శ జీవి అవుతాడు. అన్నిటి కంటె ముందు మోహబుద్ధి అనేది వినాశన హేతువనే విషయం గమనించమంటాడు, మోహబుద్ధి పరిణామాన్ని వివరిస్తూ మరో పద్యంలో–

"పిల్లమంచ బట్ట ప్రియముననుండక,
నదియుకోడిబట్ట ననుగమించు,
మమత విడువకున్న మానునా
మోహంబు, వి..."

"మమతలు" అంటె కోరికలు బ్రతకటానికి సరిపోయేంత వరకు పెద్దలు యిచ్చిపోయిన దానితోనో లేదా స్వయంగా తాను సంపా దించుకున్న దానితోనో సంతృప్తి చెందక అధికంగా సుఖాలు కోరుకోవడమే "మమతలు". పిల్లి ఎలుక మాంసంతో సరిపెట్టుకోక కోడిని కూడా చంపడానికి తరిమినట్టుగా మమతలే మోహానికి దారి తీస్తుంటాయంటాడు కవి.

ఇంతకు ముందు చెప్పిన పద్యంలో జీవికి, ఆత్మకున్న సంబంధం ఎట్టిది?

"మరియు దధిని ఘృతము,
మానులందనలంబు,
చారుసుమములందు సౌరభంబు
తిలలతైలమట్లు తేజరిల్లు చిదాత్మ.

పాలయందు పెరుగు, మ్రాకులందు అగ్ని, మంచి పూల యందు పరిమళము, విత్తనములందు తైలము ఏ విధంగా ఉంటాయో జీవి ఆలోచన (తలపు)లందు ఆత్మ ఆ విధంగా నిగూఢమై సమయానుకూలంగా ప్రకాశిస్తుందని వేమన వివరిస్తున్నాడు. మరితత్వమంటె ఏమిటి?

"తరువ తరువ పబుట్టు, తరువన
ననలంబ
తరువతరు వబట్టు దధిని ఘృతము,
తలపతలపబుట్టు తనువున తత్వంబు,

జీవి సరియైన జీవన విధానం ఎన్నుకుంటాడు. అట్టి జీవిలోని ఆలోచనా మృతము నుండి ఆత్మసౌరభము జనించి అందరి దృష్టికెక్కి ఆ జీవి ఆరాధ్యుడవుతాడు. ఇలా జీవి పరిణమిం చాలంటె మమతలు మోహము విడనాడాలంటాడు. అపుడే చెట్టుచెట్టు రాసుకుంటె నిప్పు ఎలా పుడుతుందో, చిలకగా చిలకగా పెరుగు నుండి వెన్న ఎలా వస్తుందో, ఆలోచించగా ఆలోచించగా దేహములో తత్వం అలా జనిస్తుందని వేమన తత్వజ్ఞానం. ఈ తత్వం అక్షరాలా హేతుతత్వ పరిణామమే.

నేడు మనం చూస్తున్న వర్గసమాజం దాని స్వరూప స్వభావాలు వేమన కాలంలో కడుపు తరుక్కుపోయే అనుభవాలు మిగిల్చాయని చెప్పడానికి సాక్ష్యాలనదిగిన పద్యాలు రెండవ భాగంలో ఉదహరిస్తాను. ప్రజల అజ్ఞానం వల్లనైతేనేమి, దారిద్ర్యం వల్ల నైతేనేమి ఆకాలంలో సంఘవిద్రోహశక్తులు స్వైరవిహారం చేశాయని చెప్పవచ్చు. కాలభైరవుడు అతినగ్నంగా తాండ విస్తున్న రోజులవి. ఎల్లెడలా నిరాశా నిస్పృహలూ, అంధకార మయమైన బ్రదుకూ ప్రజలు వెళ్ల బుచ్చుతున్న రోజులివి. దగాపడిన జనులు సంఘవిద్రోహాల మాయాజాలంలో పడికొట్టుమిట్టాడుతున్న జనావళి నుద్దేశించి వేమన ఏమంటున్నాడో చూడండి.

"మాయలోన బుట్టి మాయలోన బెరిగి,
మాయతెలియలేని మనుజాడేల,
మాయతెలియువాడు మహిమీద
ధన్యుండు,
"మాయలోక మన్న మర్మంబుతెలియక,
మాయజిక్కి యంత మాయబడిరి,
మాయదెలియ దివ్య మాయరా
జన్మంబు,

ఎలాగూ ఈ మాయా ప్రపంచంలో చిక్కు కొని యున్నాము. దీనిలో కొనసాగినంత కాలమూ పరిష్కారం చూడలేము. ఈ మాయా ప్రపంచానికి నిజమైన కారణాలు చారిత్రక కారణాలు చూడాలి. ఈ మాయాలోకం మర్మం తెలుసుకొన్నపుడే జన్మధన్యమవు తుందంటాడు వేమన.

## పాళీ విలాపం

— జయంపుకృష్ణ

పుప్పునవ్వక
మూగబోయెను
నువ్వు లేవని
దీనమాయెను
కుంతిహృదయము
కుంగిపోయెను
ఇంతి సీతకు
చింతఅయెను
గౌతముని ఎద
కుమిలిపోయెను-
వ్యంగ్య విభవము
నింగికెగిరెను
కన్నెకలలు
కల్లలాయెను
ప్రియుని ఊహలు
తెలిపోయెను-
తెలుగుతేనెలు
చేదుబారెను
మంచికవితలు
మౌనమాయెను
మరుపురాదు
మరువలేము
నీకయితలేక
కదలలేము-
కరుణమూర్తి
కవనస్ఫూర్తి
మెదలుచున్నది
మదిన నేడు-
వందనంబు
వందనంబు
పూల కవికి
హరిచందనంబు-
(కవి కరుణశ్రీ కన్నుమూశారని విన్నాక -రచయిత)


## జవహర్ భారతి: కావలి

ఈ దిగువ పేర్కొన్న సబ్జెక్టులలో పార్ట్ టైమ్ ప్రాతిపదిక మీద లెక్చరర్లుగా పనిచేయుటకు దరఖాస్తులు కోరబడుచున్నవి.

### జవహర్ భారతి (డిగ్రీ కళాశాల)

1) ఇంగ్లీషు 2) ఫిజిక్స్ 3) కెమిస్ట్రీ
4) బాటని 5) జువాలజీ 6) కంప్యూటర్ సైన్సు
7) కంప్యూటర్ ప్రోగ్రామర్

పార్ట్‌టైమ్ లెక్చరర్లకు కనీస విద్యార్హత పోస్టు గ్రాడుయేషన్‌లో 55 శాతం ఆపై మార్కులు. జీతము గంటకు 20/- రు.ల లెక్కన 1440/- రూ॥లకు లోబడి చెల్లించబడుతుంది.

కంప్యూటర్ సైన్సుకు సంబంధించి అభ్యర్థి మొదటి లేక రెండవ తరగతిలో 55 శాతం మార్కులకు పైగా కలిగి వుండాలి. మరియు బి.టెక్., కంప్యూటర్ సైన్సు/యం.సి.ఏ/యం.యస్‌సి పి.టి.డి.సి చదివి ఉండాలి. జీతము నెలకు 2,000/- రూపాయలు

కంప్యూటర్ ప్రోగ్రామర్లకు కనీస విద్యార్హత బి.యస్సీలో కంప్యూటర్ సైన్స్ ఒక సబ్జెక్టుగా గాని, డి.సి.ఎ గాని, డి.సి.సి. ఐ మూడు సంవత్సరముల డిప్లొమా గాని కలిగి ఉండాలి. జీతర నెలకు 750/- రూపాయలు.

### జవహర్ భారతి (జూనియర్ కళాశాల)

1) రేడియో మరియు టి.వి. 2) నర్సింగ్

రేడియో మరియు టి.వి.కి సంబంధించి అభ్యర్థి యం.యస్సీ ఎలక్ట్రానిక్స్/బి.టెక్ ఎలక్ట్రానిక్స్/బి.టెక్ ఎలక్ట్రికల్ మరియు ఎలక్ట్రానిక్స్ కలిగి ఉండాలి. జీతము నెలకు రూ. 2,000/- లు.

నర్సింగ్‌కు సంబంధించి బి.యస్సీ నర్సింగ్ పరీక్షలో పాసై ఉండాలి. జీతము నెలకు రూ. 2,000/-లు

అభ్యర్థులు తమ సర్టిఫికేట్లతో 19-7-1992 ఆదివారం ఉదయం 10 గంటలకు నేరుగా ప్రిన్సిపల్ రూమ్ నందు ఇంటర్వ్యూకు హాజరు కావలెను.

ప్రిన్సిపల్
*జవహర్‌భారతి : కావలి*



### ఒంగోలు సబార్డినేటు జడ్జివారి కోర్టులో

O.P. 33/88

కుంచాల శింగయ్య -పిటీషనరు
డా. శంకరనారాయణ -రెస్పాండెంటు

పై నెంబరు O.P.లో రెస్పాండెంటు నోటీసు నిమిత్తము 16-7-92నకు వాయిదా అయి వున్నది. పై తెలిపిన రెస్పాండెంటు స్వయముగా గాని అడ్వకేటు ద్వారా గాని కోర్టులో ఉదయం 10.30గం.లకు హాజరు అయి అభ్యంతరములు ఉన్న చెప్పవలయును. కానిచో ఎక్సుపార్టీగా దావాను నిర్ణయించెదరు.

**K. Sanjeeva Rao**
Advocate.

## సింహపురి

4 పేజీ తరువాయి

రెడ్డి, శ్రీ రవీంద్ర బాబు, శ్రీ వీరేంద్రనాథ్, శ్రీ రామప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. తర్వాత ఎన్నికలు జరిగాయి.

జోనల్ సెక్రటరీగా శ్రీ సి.హెచ్. ఆనంద రామసింగ్, సహాయ జోనల్ సెక్రటరీగా శ్రీ ఎన్.వి.ఎన్. రఘు రామకుమార్, కోశాధికారిగా శ్రీ వై. అరుణ భాస్కర్, కమిటీ సభ్యులుగా శ్రీ సుందర్, రాఘవేంద్ర రావు, వెంకటేశ్వర్లు, త్యాగరాజ, అంకయ్య తదితరులు ఎన్నికైనారు.

సభను శ్రీ ఎన్.వి.ఎన్. ప్రసాద్ స్వాగతించి, వందనాలు చెప్పారు.

### విశ్వశాంతికి

### లలిత మహాయాగం

నెల్లూరు, కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో ఈ నెల 30 నుంచి ఆగస్టు 18 వరకు లలితా త్రిపుర సుందరి మహాయాగం జరుగుతుంది. దేవస్థానం కమిటీ ఛైర్మన్ శ్రీ పారద్రి ముత్యాల శెట్టి దీని నిర్వాహకుడు. కంచి పీఠం శంకరాచార్యుల వారి శిష్యులైన శ్రీ స్వామి సదాశివానంద సాధువు ఈ యాగానికి సారథ్యం వహిస్తారు. విశ్వశాంతి– ఈ యాగం లక్ష్యం. భక్తులు ఈ కృషిలో తమకు సహాయపడాలని శ్రీ ముత్యాల శెట్టి కోరుతున్నారు.

### కో ఆపరేటివ్ బ్యాంక్

### జిఎంకు వీడ్కోలు

నెల్లూరు కోఆపరేటివ్ బ్యాంక్ జనరల్ మేనేజర్‌గా మొన్న 30 తేది రిటైరైన శ్రీ ఎం.వి. కృష్ణారెడ్డిని బ్యాంకు సిబ్బంది ఘనంగా సత్కరించి, వీడ్కోలు చెప్పారు. ఈసభలోనే, రిటైరైన బ్యాంకు ఉద్యోగులు శ్రీడి.వెంకటేశ్వర్లు, శ్రీ కె. వెంకయ్య, శ్రీ ఎస్. సుబ్రహ్మణ్యం, శ్రీ ఎం.వెంకారెడ్డిలను సత్కరించారు.

సభను బ్యాంకు ఛైర్మన్ శ్రీ వేమారెడ్డి రామచంద్రారెడ్డి అధ్యక్షించారు. కృష్ణారెడ్డి మాదిరి అందరు ఉద్యోగులూ పనిచేస్తే బ్యాంకు ప్రగతి పెద్ద కష్టమైన విషయం కాదన్నారు శ్రీ రామచంద్రారెడ్డి. బ్యాంకు ఉద్యోగుల తరఫున శ్రీ ఎం. ప్రభాకర రావు, బ్యాంకు డైరక్టరు శ్రీ పిల్లిపుల్లారెడ్డి, ఆఫ్కో డైరక్టరు శ్రీకాసా గురవయ్య, వృద్ధ జర్నలిస్టు శ్రీ నలుమోలు గోపాలకృష్ణయ్య, అర్బన్ బ్యాంకు అధ్యక్షుడు శ్రీ కె.వి.రమణయ్య, బ్యాంకు ప్రస్తుత జనరల్ మేనేజర్ శ్రీ ఎం. యల్లారెడ్డి, జిల్లా కో ఆపరేటివ్ ఆఫీసర్ శ్రీ రవిప్రకాశ్, శ్రీ రామలింగారెడ్డి తదితరులంతా మాట్లాడారు. చివర్న శ్రీ కృష్ణారెడ్డి అందరికీ కృతజ్ఞతలు చెప్పారు.

### నేత్రదాతల ఉత్సాహాన్ని

### నీరు గార్చవద్దు

తమ మరణానంతరం తమ కళ్ల వెలుగుతో అంధులకు ప్రపంచ దర్శన భాగ్యం కల్పించాలని ఉబలాటపడేవారి కోరిక, వారి కుటుంబ సభ్యుల అలసత్వం, అమాయకత్వాల వల్ల వృథా అయిపోతున్నదని నెల్లూరు నేత్రదాతల సంస్థ కన్వీనర్ శ్రీ తిక్కవరపు సుకుమార రెడ్డి ఆవేదన చెందుతున్నారు. ఈ మధ్య నెల్లూరులో, నేత్ర దానాభిలాష కల్గిన ఐదుగురు మరణించినా సకాలానికి సమాచారం అందక పోవడం వల్ల, వారి కళ్లను సేకరించేందుకు వీలుపడలేదట. వారి కుటుంబ సభ్యులు, తమ తప్పిదానికి తర్వాత బాధపడ్డారట.

నేత్ర దానాభిలాష కల్గిన వారు ఆ విషయాన్ని తమ కుటుంబ సభ్యులకు తెల్పి, వారికి నచ్చ చెప్పి, తమ మరణ వార్తను సంస్థకు సత్వరం తెలిపే ఏర్పాటు చేయడం అవసరమని; కళ్లను దానం చేయాలనుకునే వారు సంస్థలో సభ్యత్వం స్వీకరించడానికవసరమయ్యే లాంఛనాలను సత్వరం పూర్తి చేయాలని శ్రీ సుకుమార్ రెడ్డి కోరుతున్నారు. సంస్థ చిరునామా: 3/511, ఎ, మొదటి అంతస్తు, పూర్ణావారి వీధి, సర్కార్ పేపర్ మిల్స్ కార్యాలయం దగ్గర, లక్ష్మీపురం, నెల్లూరు - 524 002; టెలిఫోన్ నెం.: 25125

### రోటరీ అధ్యక్షుడుగా

### బలరామరెడ్డి సేవ

నెల్లూరు రోటరీ క్లబ్ అధ్యక్షుడు శ్రీ కె. బలరామరెడ్డి పదవీకాలం నెల్లూరీయులకు చిరకాలం గుర్తుండి పోయేట్లు చేస్తుంది – 'ఐబ్యాంక్' స్థాపన, నేత్రదానం చేసే వారి కళ్లను సేకరించి, భద్రపరిచి, అవసరమైన అంధులకు సరఫరా చేసే ఉద్దేశ్యంతో నెలకొల్ప సంకల్పించిన ఈ కంటి బ్యాంక్, పూర్తిగా రోటరీ క్లబ్ సభ్యుల విరాళాల తోనే ఏర్పడింది. నేత్రమార్పిడికి కావలసిన పరికరాలన్నీ తెప్పించారు. ఆపరేషన్లకూ ఏర్పాట్లు జరుగుతున్నాయి. రోటరీ ఐ ఇంటర్నేషనల్ సంస్థ సహకారంతో ఏర్పడుతున్న సంస్థ ఇది. బలరామరెడ్డి అధ్యక్షకాలంలో దీనికి రూపకల్పన జరగడం ఆయన అదృష్టం.

ఈ ఏడాది కాలంలో బలరామరెడ్డి చాలా సేవా కార్యక్రమాలే నిర్వహించారు. పోలియో ఉచితవైద్యం, యల్లాయపాళెంలో డాక్టర్ ఎంవికృష్ణారెడ్డి ఆధ్వర్యంలో దంతచికిత్స, నెల్లూరులో డాక్టర్ వై. అనిల్ కుమార్ రెడ్డి నేతృత్వంలో డయాబిటిస్ శిబిరం నిర్వహించారు బలరామరెడ్డి. అపోలో సహకారంతో పెద్ద వైద్య శిబిరం నడిపారు. పొదలకూరు రోడ్డులోని వేళాంగణి బెతల్ హోంలో మంచినీటి కోసం ఒక పంపు ఏర్పాటు చేశారు. దీనికి అమెరికాలోని రోటరీ ఫౌండేషన్ ఆర్థిక సహాయం అందించింది. రోటరీ ఇంటర్నేషనల్ సహకారంతో హరిజన, గిరిజన వాడలలో మంచినీళ్ల వసతి కల్పనకు లక్షా 75 వేలు మంజూరు చేయించారు. 200 మందికి ఉచిత కంప్యూటర్ శిక్షణ ఇప్పించారు.

పదవీ విరమణ సందర్భంలో పత్రికల వారికి ఈ ముచ్చట్లన్నీ చెప్పారు బలరామరెడ్డి.

### చిత్రసమీక్ష

(9 పేజీ తరువాయి)

నరసింహారావు మరో రెండు మొగుడు పెళ్ళాల జంటలను తయారుచేశాడు. అందులో ఒకటి విజయ్ తల్లి, తండ్రి; మరొకటి విజయ్ మిత్రుడు సుధాకర్ అతని భార్య లక్ష్మి, ఈ మూడు మొగుడు పెళ్ళాల జంటలు, ఇంట్లో పనివాడు వీరంతా కలసి హాస్యాన్నిగుమ్మరించారు. అసలు రేలంగి నరసింహారావు, దివాకర్‌బాబు వ్రాసిన కథలోనే హాస్యం వుంది, పాత్రల సృష్టిలోనూ హాస్యముంది. ఇక ఈ పాత్రలను పోషించిన వారంతా హాస్యబ్రహ్మలు కావటంతో అన్ని అంశాలూ నవ్వుల పువ్వుల జల్లులు వెదజల్లాయి. అక్కడక్కడ అసహజత్వం కనిపించినా హాస్య చిత్రాల్లో అది పరిపాటేనని సరిపెట్టుకోక తప్పదు. అయితే హాస్యం కోసం ఎక్కడా బూతులు ద్వంద్వార్థాలు కనిపించకుండా దర్శకుడు మాటల రచయిత దివాకర్ బాబు ఎంతో శ్రద్ధ తీసుకున్నారు.

హాస్య చిత్రాలను తయారు చెయ్యటంలో అందె వేసిన దర్శకుడుగా పేరు పొందిన రేలంగి నరసింహారావు అత్యంత ఉత్తమ హాస్యంతో నిండిన ఈ చిత్రంతో ఉన్నత శిఖరం అధిరోహించారు. హాస్యం మీద వీరు చూపిన శ్రద్ధ - రాజ్–కోటి సంగీతం మీద, బి. కోటేశ్వర రావు ఫోటోగ్రఫీ మీద చూపి వుంటే బాగుండేది.

### అవార్డులు

(9 పేజీ తరువాయి)

### సుబ్బరామిరెడ్డి వివరణ

ఈ సినిమా రంగంలో ఎవరికి కృతజ్ఞతలు చెప్పినా – చెప్పకపోయినా – పెద్ద గండంలోనుంచి బయటపడ గల్గినందుకు సెన్సార్ వారికి కృతజ్ఞత చెప్పుకోవడం కొందరికి ఒక ఆనవాయితీ అయిపోయింది. రివైజింగ్ కమిటీకి వెళ్ళాల్సిన పరిస్థితులలో ఈ కృతజ్ఞతాభావం మరింత ఎక్కువ మోతాదులో ఉండడం సహజం. "కేంద్ర సెన్సార్ బోర్డు అధ్యక్షుడు సుబ్బరామిరెడ్డి గారి ధర్మమా అని ఎట్టకేలకు సెన్సార్ సర్టిఫికెట్ సంపాదించ గలిగాము" అని ఇటీవల కొందరు నిర్మాతలు చెప్పారు కూడా. అదే ఓ విధమైన వివాదుకు ఆస్కారమైంది.

సుబ్బరామిరెడ్డి స్వయంగా చిత్ర నిర్మాత. ఎంతో కాలంగా చిత్ర పరిశ్రమలోని అన్ని శాఖల వారితోనూ పరిచయం ఉన్న వ్యక్తి. అందునా అందరికీ తలలో నాలుకలా మెలిగే సహృదయుడు. అందుకని ఆ అశ్లీల చిత్రాలు పుంఖాను పుంఖాలుగా తయారవడానికి ఆయన పరోక్షంగా కారకుడని, ఆయన మీద లేని పోని అభాండాలు వేస్తే ఎలా? అందుకని ఆయన పాత్రికేయుల సమావేశం ఏర్పాటుచేసి, వివరణ ఇవ్వడం అవసరమైంది. అంతేకాదు; చవకబారు చిత్రాలు తయారైతే చాలా కఠినతరంగా వ్యవహరించవలసి వస్తుందని ఆయన హెచ్చరిక చేయవలసి వచ్చింది కూడా.

### స్త్రీలు

2 పేజీ తరువాయి

వుండదు. ఎక్కడో ఏమూలో ఏ కొద్ది మందో ముందుకు వస్తే కాదు; మహిళాలోకం అంతటిలో అటువంటి చైతన్యం రావాలి; అప్పుడే విజయం సాధ్యం. ఇటువంటి కార్యకలపాలకు గాని, వుద్యమాలకు గాని రాజకీయ రంగు వస్తే ధ్యేయమే నీరుగారిపోతుంది!

1937 లో ఉమ్మడి మద్రాసు రాష్ట్ర కాంగ్రెస్ ముఖ్యమంత్రిగా రాజాజీ తన సొంత జిల్లా అయిన సేలం లో పూర్తి ప్రొహిబిషన్ అమలు జరిపి దేశంలోనే కీర్తినిపొందారు. తర్వాత రాష్ట్రమంతటా మద్యనిషేధం ప్రవేశ పెట్టబడి అమలు జరిగింది. అమలు జరిపే వారి అవినీతి వల్ల అది అపహాస్యం పాలై రద్దు చేయబడింది. తర్వాత ఏ కాంగ్రెస్ అయితే తాగుడు ప్రబోధించిందో, ఏ కాంగ్రెస్ అయితే సారాయి అంగళ్ల ముందు పికెటింగ్ జరిపించిందో, అప్పుడు ఆ కాంగ్రెసు ప్రభుత్వాలే సారాయి వ్యాపారం చేపట్టి, ప్రజల చేత త్రాగించి తందనా లాడిస్తున్నాయి. సారాయి వ్యాపారాన్ని బంగారు గుడ్లు పెట్టే బాతుగా పరిగణిస్తున్నాయి. ప్రగ్యమున్న తమిళనాడు ఎ.ఐ.ఎ.డి.యం.కె ప్రభుత్వం ప్రొహిబిషన్‌ను అమలు జరుపుతున్నది. దాని చుట్టూ వున్న కాంగ్రెస్ రాష్ట్రాలు మాత్రం త్రాగుడును ప్రోత్సహిస్తున్నాయి! విచిత్రం నీతులు ఆదర్శాలు తప్ప మరో మాట మాట్లాడని ఎన్టీరామారావు కూడా తన ఏలుబడిలో ప్రొహిబిషన్ ప్రవేశపెట్టలేక పోయారు; పేద వాళ్లకొంపలు కూల్చే సారాయికి వారుణ వాహిని అనే అందమైన పేరుపెట్టి సారాయి అందించారు అర్ధ శతాబ్ది కాలంలో ఎంత మార్పో చూడండి!

ధనికులు త్రాగినా ఆక్షేపించ వలసిన అవసరం లేదు. కల్లు సారాయిని ప్రభుత్వమే అమ్మడం, పేద ప్రజలకు తీరని ద్రోహం చేయడమే. పాత కాంగ్రెస్ వాసన ఒంటబట్టినవారు కల్లుసారాయి నిరోధోద్యమం ఎక్కడ ఎవరు చేసినా హర్షిస్తారు; ప్రోత్సహిస్తారు. ఉదయగిరి, ఆత్మకూరు తాలూకాలలో జరుగుతున్న సారాయి వ్యతిరేక స్త్రీల వుద్యమం జిల్లా అంతా వ్యాపించడం వాంఛనీయం. సారాయికి వ్యతిరేకంగానే కాదు; కాపుదు సారాయి నిరోధోద్యమం కూడా తీవ్రంగా జరిగితే మరీ సంతోషం!

–శ్రీరామమూర్తి


**జమీన్‌రైతు**

| | |
|---|---|
| సంవత్సర చందా | రూ. 100.00 |
| ఆరు నెలలకు | రూ. 50.00 |
| విడి ప్రతి | రూ. 2.00 |



## వేలము ప్రకటన

### గుడివాడ సబ్‌కోర్టులో

O.S. NO. 3/1978 E.P 106/90.

బిట్వీన్

ఆంధ్రా ఆటోమొబైల్ ఫైనాన్స్ కార్పోరేషన్ , గుడివాడ -DHR

మరియు బొప్పన గోపాల కృష్ణయ్య చౌదరి -2వJDR

ఈ దిగువ సుదహరించిన, 2వ JDR అయిన బొప్పన గోపాల కృష్ణయ్య చౌదరి తాలూకా షెడ్యూలు దాఖలా స్థిరాస్థిని ది.17-08-1992వ తేదీ ఉదయము 10.30ని.ల లగాయతు పై కోర్టువారి ఎదుట వేలము వేయబడును. కావున పాటదార్లు హాజరై పాడుకొనవచ్చును.

### షెడ్యూలు:-

కృష్ణాజిల్లా పామర్రు సబ్‌రిజిస్ట్రారు వారి యిలాకా గవర్నమెంటు అయినంపూడి గ్రామములోయున్నట్టిన్ని, 2వ JDR అయిన బొప్పన గోపాల కృష్ణయ్య చౌదరి గార్కి సంపూర్ణ స్వాధీన హక్కు భుక్తములు కలట్టిన్ని, ఈ నెంబరు డిక్రీ బాకీ క్రింద జప్తుఅయి వేలము కావలసిన స్థిరాస్థి వివరము :-

1.రీసర్వే 63/1-యి.1.40సెంట్లు పల్లముభూమిలో యి.0-67సెంట్లు పల్లము భూమికి హద్దులు:

తూర్పు: వేముల పల్లి బసవయ్యగారి భూమి; దక్షిణం:బొప్పన వెంకటరత్నం చౌదరి గారి భూమి; పడమర :బొప్పన కృష్ణప్రసాద్ చౌదరి గారి భూమి; ఉత్తరం: అయినంపూడి సూర్యనారాయణగారి భూమి; ఈ హద్దుల మధ్య 0-67సెంట్లు లేక పల్లము లేక 0.271హెక్టార్లు తనఖాలకు లోబడి డిక్రీ హోల్డరు కిమ్మతు రూ200=00లు

2.రీసర్వే187/3-యి.0.22సెంట్లు లేక 0.089హెక్టార్లు మెరక భూమిన్ని అందులో వున్న డోర్ నెం. 1/1గల డాబా యింట్కి హద్దులు: తూర్పు: యలమంచిలి నాగేశ్వరరావు గారిస్థలము; దక్షిణం:చెరువు; పడమర: రోడ్;ఉత్తరం: బొప్పన వెంకట రత్నం చౌదరిగారి స్థలము .యీ హద్దుల మధ్య 0-22సెంట్లు మెరకభూమిన్ని అందులో గల డాబా యిల్లు , అందులోని తలుపులు , దర్వాజాలు , కిటికీలు , నాపరాయి , ఎలక్ట్రిక్ సామాన్లు వగైరా. తనఖాకు లోబడి డిక్రీ హోల్డరు కిమ్మతు రూ.200-00లు.

E.C.దాఖలా 1వ అయిటము : 22-7-1979 వ తేదీన 2వ JDR అయిన బొప్పన గోపాల కృష్ణయ్య చౌదరి , అతని మైనరు కుమార్లుకలిసి గారపాటి వెంకట శివరామకృష్ణగారి పేర రూ.23,000/-లకు వ్రాయించి యిచ్చిన తనఖా పత్రము అయివున్నది. సదరు తనఖా పత్రము బాకీకి లోబడి వేలము కావలయును. 1వ అయిటము ఆస్తిన్ని , యింకా యితర ఆస్తులున్నూ తనఖాలో చేరి యున్నవి. తనఖాకు లోబడి డిక్రీ హోల్డరు కిమ్మతు రు.200/-.

EC దాఖలా 2వ అయిటము : ది.5-06-1980వ తేదీన 2వ అయిటము యిల్లు , స్థలమున్నూ యింకా మరి కొంత ఆస్తిన్ని కలిపి గుడివాడలో యున్న పయనీర్స్ ఇన్వెస్టిమెంటు కార్పోరేషన్ మేనేజింగ్ పార్టనర్ పొట్లూరి నాగేశ్వరరావు పేరన 2వ JDR బొప్పన గోపాల కృష్ణయ్య చౌదరి, అతని మైనరు కుమారులు కలిసి వ్రాయించి యిచ్చిన రిజిష్టర్డు తనఖా బాకీకి లోబడి వేలము కావలెను. తనఖా బాకీకి లోబడి డిక్రీహోల్డరు కిమ్మతు రు.200=00లు

| | |
|---|---|
| 1వ అయిటము డిక్రీ హోల్డరు కిమ్మతు రూ. | 8,000/- |
| JDR కిమ్మతు | 70,000/- |
| అమీనా కిమ్మతు | 23,450, |
| 2వ అయిటము డిక్రీహోల్డరు కిమ్మతు రూ. | 20,000/- |
| JDRకిమ్మతు రూ. | 1,00,000/- |
| అమీనా కిమ్మతు రూ. | 30.000/- |

కోసరాజు పురుషోత్తం
Advocate for Decree Holder

4 పేజీ కొరవ

అధికారంలోకి వచ్చింది. కొంత వ్యవధి తర్వాత జనార్దనరెడ్డి ముఖ్యమంత్రి అయ్యారు. ముఖ్యమంత్రి స్వంత జిల్లాలో కలెక్టరు ద్యోగమంటే చెప్పాలా! విపరీతమైన రాజకీయ వత్తిడి సహజం. ప్రతిపక్షమూ తక్కువది కాదు. పేరు గడిన వెంకయ్యనాయుడు బిజెపి రాష్ట్ర అధ్యక్షులైనారు. ముఖ్యమంత్రి అగ్నికులుడు నల్లపురెడ్డి శ్రీనివాసులరెడ్డి జిల్లాలోనే . పగబట్టిన త్రాచులా. గాయపడిన పులిలా గాండ్రిస్తున్నారు. ముఖ్యమంత్రి పేరుచెప్పి అధికారం చలాయించచూసే అనుచరుల సంఖ్య అనంతం. ఇన్నిరకాల

ఇన్ని రకాల వత్తిడులు, రాజకీయ పరిణామాల మధ్య కూడా రాజాగారు ఎప్పించక, తాంపవ్యక గడిపి వేయగల్గారంటే, ఆయన సమర్థత ఎంతో అర్థం చేసుకోవచ్చు. కాంగ్రెస్, తెలుగుదేశం, బిజెపి, సిపిఎం, సిపిఐ ఆఖరుకు తీవ్రవాద పార్టీలు సైతం కలెక్టరును ఈ నాలుగేళ్లలో ఎప్పుడూ వేలెత్తి చూపలేదు; ఒక్క నాయకుడూ చెప్పుకోదగ్గ ఆరోపణ చేయలేదు; అసంతృప్తి ప్రకటించలేదు. ఏ పార్టీ నాయకుడు తన గదిలోకి వచ్చినా, వారు నవ్వుముఖంతో తిరిగిపోయేటట్లు చేసేవారు. అధికారులలో, మరీ ముఖ్యంగా యువ ఐఎఎస్ అధికారులలో ఇటువంటి లౌక్యం వుండడం చాలా చాలా అరుదు. ఆ లౌక్యమే, రాజాను ఇంతకాలం నెల్లూరులో వుండనిచ్చింది. ముఖ్యమంత్రి కూడా ఈ బదిలీని ఎంత వీలైతే అంత దూరం వాయిదా వేయడానికి చూశారు. ఎమ్మెల్యేలు, ఇతర ఛోటా, మోటా నాయకులు చీటికి, మాటికి తన దగ్గరకు పరుగెత్తకుండా; ఫిర్యాదులతో చీకాకు కల్గించకుండా, జిల్లాకు సంబంధించినంత వరకు జిల్లాలోనే పనులు గడుపుకో గల్గడం ముఖ్యమంత్రికి సౌకర్యమే కదా?

పేదప్రజల పెన్నిధిగా శ్రీ రాజా కలకాలం జిల్లావాసుల తలపులలో నిల్చిపోతారు. శంకరన్ తర్వాత, పల్లెటూళ్లకు, పేద ప్రజలకు ఇంత సన్నిహితమైన అధికారిని మనమెరుగము. ఈ నాలుగేళ్ల కాలంలో రాజా ప్రవేశ పెట్టిన పథకాలు, రూపొందించిన ప్రణాళికలు, అమలు చేసిన కార్యక్రమాలు ఎన్నో లెక్క పెట్టలేము. ఎవరైనా విద్యార్థి సిద్ధపడాలి కాని, ఈ నాలుగేళ్లలో కలెక్టరు చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలపై సులభంగా ఒక పిహెచ్‌డి పట్టా సంపాదించవచ్చు; వందల పేజీల పరిశోధనా గ్రంథం తయారు చేయవచ్చు. సాంఘిక సంక్షేమ హాస్టళ్లలో ట్యూషన్లు. అక్షరాస్యతా పథకం. హరిజనుల భూములకు నీటి పారుదల పథకాలు, కుటుంబ సంక్షేమ పథకం, ఆర్థిక తోడ్పాటు పథకాలు, అప్పుసప్పుల పంపిణీలు... ఒకటేమిటి, ఒక వ్యక్తిగా తనకంటే మరెవ్వరూ చేయలేనంతటి సహాయాన్ని ఒక అధికారిగా తన కంటె ఎవరూ తీసుకురాలేనంతటి చైతన్యాన్ని పేద ప్రజలకు అందించారు శ్రీ రాజా. జిల్లాలో ఆయన తిరగని గ్రామం లేదు; చూడని పల్లెటూరు లేదు. ఒక్కొక్క ఊరికి ఏ పదిసార్లైనా వెళ్ళి వుంటారు. జిల్లాలో కలెక్టరుతో నేరుగా సంభాషించని పేద ప్రజలు ఎవరూ వుండరేమోనని సందేహించాల్సినంత విస్తారంగా కలియ దిరిగారు జిల్లాను. ఈ నాలుగేళ్లలో ఆయన కంటి నిండా నిద్రపోయిన రాత్రులు నాలుగైనా వుంటాయా అన్నది అనుమానమే. ఉదయం ఆరుకు పరుగు మొదలైతే, పడక చేరేది తిరిగి ఏ రాత్రి రెండుకో, మూడుకో! పల్లెటూళ్లలోని రచ్చబండల మీదనే రాత్రిపూట సేద తీరిన సందర్భాలున్నాయి; వరుసగా నాలుగైదు రాత్రులు నిద్ర మర్చిపోయి పనిచేసిన సందర్భాలూ అసంఖ్యాకం. ఆయనతో కాపురం చేస్తున్న ఆయన శ్రీమతి సహనాన్ని మెచ్చుకొని తీరాలి; కుటుంబంతో రోజులో ఒక గంట అయినా గడుపుతారా అన్నది ఆలోచించాల్సిన విషయమే. తాను గొడ్డు చాకిరీ చేసి, క్రింది అధికారుల చేత గాడిద చాకిరీ చేయించినా – ఈ నాలుగేళ్లలో ఒక్క ఎంజిఓ లేదా గ్రామాధికారి కలెక్టరను తప్పు పట్టిన సాదృశ్యం లేదనడం అతిశయోక్తి కాదు. ఎవ్వర్నీ కష్టపెట్టకుండా, నేర్పుగా, నైసుగా నెట్టుకపోయాడు శ్రీ రాజా.

ఒక వర్గం ప్రజల పట్ల పక్షపాతంతో వ్యవహరించాడన్న నింద, రాజాపై మొదటి నుంచి చివరి వరకూ వుంది. అయితే పేద ప్రజానీకంలో 90 శాతం మంది ఆ వర్గానికే చెందిన వారైనపుడు, వారికి సహాయపడడంలో తప్పు ఏముంది నా ఉద్దేశ్యంలో హరిజనుల కంటే, పేదల కంటే రాజాగారి హయంలో ఇతర వర్గాల ప్రజలే ఇంకా సుఖంగా, సౌఖ్యంగా భావించారని చెప్పాలి. ఏ ధనవంతుడు లేదా ఏ అగ్రవర్ణాల వారు కలెక్టరు చర్యల వల్ల అన్యాయంగా ఇబ్బంది పడ్డారో చెప్పండి!

అధికారిగా చిత్తశుద్ధి; వ్యక్తిగా సౌమ్యత; నడవడికలో నిజాయితీ, నిలకడతనం; ఓర్పు, సహనం; లౌక్యం, వివాద రాహిత్య స్వభావం; మాటల్లో సంస్కారం, వినయం; ముఖాన చిరునవ్వు పేదల ప్రజల పరిస్థితి ఆవేదన, వారికేదో చేయాలన్న తపన, ఆర్తి – రాజా గారి విజయానికి కారణాలు. ఆయన ఎక్కడ ఏ ఉన్నత స్థానంలో వున్నా నెల్లూరీయులు, ముఖ్యంగా పేదప్రజలు ఆయన పేరును చిరకాలం జ్ఞాపకం పెట్టుకుంటారు; ఆయన సేవలు కలకాలం స్మరించుకుంటారు.

రాజాగారికి నా హృదయ పూర్వక వీడ్కోలు

* * *

అంకయ్య గౌడ్ నాటు సారా బట్టీల ఉదంతంలో ఎక్సైజ్ అధికార్ల అవినీతి నగ్నంగా వెల్లడైన మాట నిజమే; వారు డబ్బుకోసం ఎంత నీచానికైనా పాల్పడడానికి, ఆత్మాభిమానం చంపుకొని లంచాలు దిగమ్రింగడానికి, సిగ్గువిడిచి ప్రవర్తించడానికి సిద్ధపడతారని రుజువైన సంగతి వాస్తవమే. అయితే వీరి అవినీతి విశృంఖలత్వానికి ఆయువు ఎక్కడుంది? ఎవరి దగ్గరుంది?

ఒక అధికారి తప్పుచేస్తే పై అధికారి శిక్షించాలి; ఆ పై అధికారి తప్పు చేస్తే అంతకు పై అధికారి చర్యతీసుకోవాలి; అతనూ తప్పుచేస్తే? అతని కంటే ఉన్నతిలో వున్న ప్రభుత్వం రంగంలోకి దిగాలి. ప్రభుత్వమంటే రాజకీయ వాదులు. కాని ఏ అధికారి పైనైనా, ఏ తప్పుకైనా చర్య తీసుకొనే పరిస్థితిలో మన రాజకీయ వాదులున్నారా? అధికారులు భోంచేసే లంచాల అమేధ్యంలో వాటా పొందని రాజకీయ వాదులు ప్రభుత్వ పెత్తనంలో వున్నారా? ఈ అధికారుల అవినీతి ఫలితంగా లబ్ధిపొందే వ్యాపారులు, ఎవిడీ దారుల నుంచి భాగం పంచుకొని రాజకీయ వాదిని మనం చూడగల్గుతున్నామా?

ప్రభుత్వం, ప్రభుత్వనేతలు సత్పులురు కానవసరం లేదు; కాని కనీసం మితిమీరిన అవినీతికి పాల్పడే అధికార యంత్రాంగాన్ని అదుపులో పెట్టగల్గే నైతిక బలాన్ని మిగుల్చు కొని వుండాలి. అది లేనప్పుడు అధికారులు ఒక్క దొంగ సారాయిలోనే ఏమి, బందిపోట్ల దోపిడి సొత్తులోనూ పాలు పంచుకొని, పొట్టలు పెంచుకుంటారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి వుంటే, ప్రభుత్వం పరువును గంగ పాలు చేసిన ఈ ఉదంతంలో ఒక్కరిపైనైనా చర్య తీసుకోవాలి కదా? అది వారికి చేత కావడం లేదంటే ఇక ఆ విషయాలు చర్చించి అనవసరం.




Edited, Printed and Published by N. Dolendra Prasad at Zamin Ryot Press, Nellore OFFSET printing at Nayagara Books Pvt. Ltd. Nellore.